


Savior's Heartbeat Ministries
స్పందన
ఆధ్యాత్మిక మాసపత్రిక
విడిప్రతి 10రూ

శాంతి.... నా శాంతినే మీకనుగ్రహించు చున్నాను. యోహాను 14:27
అందరికీ ప్రేమతో ఆహ్వానం
శాంతి, సువార్త మహాసభలు
వాక్యోపదేశకులు
ఆచార్య ఆరార్కే మూర్తి గారు
(ప్రఖ్యాత రేడియో ప్రసంగీకులు, విశ్వవాణి రేడియో)
డా. దేవసహాయం దండల గారు
(సుప్రసిద్ధ సువార్తికులు, స్పందన పత్రిక సంపాదకులు)
కార్యక్రమ వివరాలు
నవంబరు 30 శుక్ర - సా. 4.30 గం.లకు - దుబాయ్ ఇవాంజలికల్ చర్చ్, జెబెల్ అలి
డిసెంబరు 1 శని - రా. 8 గం.లకు - వర్షిప్ సెంటర్, షార్జా
డిసెంబరు 2 ఆది - మ. 2.30 గం.లకు - యు. టీ. జి. సి వార్షికోత్సవము, అబుదాబి
డిసెంబరు 4 మంగ - రా. 8 గం.లకు - హోలి ట్రినిటి చర్చి సెంటర్, దుబాయ్
డిసెంబరు 5 బుధ - రా. 8 గం.లకు - ఇవాంజలికల్ చర్చి సెంటర్, అబుధాబి
సంఘనాయకుల ప్రత్యేక సమావేశము - ప్రేమవిందు
డిసెంబరు 3 సోమ - రా. 7.30 గం. - దుబాయ్ ఇవాంజలికల్ చర్చి, జెబెల్ అలి
- సేవలో ఉత్తేజాన్ని, సాక్ష్యాలతో కూడిన వాక్య సందేశాన్ని రెవ. ఆరార్కే మూర్తి గారు
అందిస్తారు. - పాల్గొనదలచినవారు నవంబరు 20 తే. లోపు మీ పేర్లను మీ పాస్టరు గారికి
ఇవ్వవలెను. - ప్రవేశ రుసుము 25 దిర్హామ్స్ మాత్రమే - మరిన్ని వివరములకు 04-
8846621 - బైబిల్ స్టడీకి సంబంధించిన అనేక గ్రంధాలు తగ్గింపు ధరలకు దొరకును -
ఈ కార్యక్రమాలన్నిటి కోసం విజ్ఞాపన ప్రార్థనలు చేయమనవి.
నిర్వహణ - బైబిలు సొసైటీ, గల్ఫ్, ఫోన్ 04-8846621
మరియు యు.ఎ.ఇ తెలుగు సంఘముల సహకారముతో.....
(FOR PRIVATE CIRCULATION & CHURCH USE ONLY)


Do not merely listen to the word, and so deceive yourselves. Do what it says. - James 1:22 (NIV)

# Trinity Telugu Christian Association USA, Inc.(TTCA)

Please visit our website : //www.ttcausainc.com

**WE MEET AT 5.30 PM, EVERY 1st or 2nd SATURDAY OF THE MONTH**
**at**
**Calvary Chapel, 25 Van Zant St, East Norwalk, CT-06855**
**NEXT MEETING 13 OCTOBER 2008**




- Special Video Screening
- Praise & Worship both in Telugu and English
- Testimony & Prayers
- Bible Readings
- Bible One-O-One
- Inspirational message
- Followed by fellowship meal

***About TTCA :*** **Trinity Telugu Christian Association was established by the inspiration of God The Father, Jesus Christ our Savior and Holy Spirit our comforter to reach Telugu Christians across the United States and India to share the Love of Jesus Christ both in Spiritual and Social. As Apostle Paul said in Colossians 3,14 ".... And above all these things put on charity, which is the bond of perfect-ness. CT Bible study started as part of our mission. Please check our web site for more details and our programs. Join us to be part of this grate mission and share the Love of Lord Jesus Christ.**

1976 - 2007 31 సంవత్సరాలుగా దేవుని అపార కృపలో

# స్పందన

ఆధ్యాత్మిక మాస పత్రిక

*THE LARGEST CIRCULATED TELUGU SPIRITUAL MONTHLY SINCE 1976*

**అక్టోబరు 2007** **సంపుటి 31** **సంచిక 10**

వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు
ఆచార్య ఆరార్కే మూర్తి
ప్రచురణకర్త, సంపాదకులు
డా॥ దేవసహాయం దండల
గౌరవ సంపాదకులు
డా॥ జ్ఞాన భాస్కర్
సంపాదక వర్గం
పాస్టర్ జి. దేవరాజు
బ్రదర్ కె. పరమానందం
బ్రదర్ ఎన్. దేవానంద్
రెవ. కె.జాన్‌మోజెస్
శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్
బ్రదర్ ఆర్. భూషణం
సహాయ సంపాదకులు
బ్రదర్ డి. ఎఫ్రాయిం
బ్రదర్ డేవిడ్ అబ్రహాం

**ఈ సంచికలో...**

మనలోమాట
మన కర్తవ్యం
దేవుని తీర్పు
ప్రసవ వేదన
బోధించేవారికోసం
రేపటి పౌరులు
బైబిలు సిద్ధాంత సత్యాలు
నెరవేరిన కల
ఒక్క గ్లాసు పాలు



**చందా వివరాలు**


| | స్వదేశంలో | విదేశాలకు |
|---|---|---|
| 1 సంవత్సరం | రూ. 100 | $ 20 |
| జీవిత సభ్యత్వం | రూ. 1000 | $150 |
| పోషక సభ్యత్వం | రూ. 100 (ప్రతినెల) | $ 20 |

**పత్రిక చందాకు మించి పరిచర్య అభివృద్ధి కోసం కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన SPANDANA పేరు మీద ఈ క్రింది అడ్రస్‌కు పంపాలి.**

స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక
పోస్టు బాక్స్: 415, గార్లపాటివారి వీధి, దుర్గాగ్రహారం, విజయవాడ - 520 002
ఫోన్స్ : 0866 - 2456547, 9346616347 E-mail: read_spandana@yahoo.com

Founder & Chief Founder **ACHARYA RRK MURTHY**
Printed, Published and owned by **DEVASAHAYAM DANDALA**
Printed at BAVANA OFFSET PRINTERS for SPANDANA GRAPHICS
Published from # 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.

# స్పందన - ప్రతి స్పందన



**హెచ్చరిక**

ఈ నెల స్పందన కుటుంబములకు చాలా హెచ్చరికగా వున్నది. కుటుంబము, బలమైన పునాది, దేవగారి సెప్టెంబరు మాసపు శుభాకాంక్షలు, యౌవనుడా, పోషించే దేవుడు వ్యాసాలు హృదయానికి హత్తుకునే విధంగా ఉన్నవి. మీకు మా వందనాలు. మా కుటుంబ రక్షణ కొరకు ప్రార్థించగలరు.

**- బి. అన్నెమేరి, హైదారాబాద్**

**ఆశీర్వాదము**

స్పందన పత్రిక మాకెంతో ఆశీర్వాదముగా ఉంది. తెలియని అనేక విషయాలు తెలుపుతుంది. కంటికి యింపుగా ఉంది. గ.ను.క మాలోని వాక్యధ్యానాన్ని పెంచు తుంది. ఈ విధంగా పత్రికను తీర్చి దిద్దుతున్న వారందరికి మా హృదయపూర్వక వందనాలు. మా బిడ్డల వివాహముల కొరకు ప్రార్థించ గలరు.

**- వి. ప్రభుదాస్, దొండపాడు**

మీరు పంపుచున్న స్పందన మాకు క్రమం తప్పకుండా అందుతుంది. ఈ పత్రిక మా జీవితాలకెంతో ఆశీర్వాదకరంగా ఉన్నది.

**- ఇందిరారాణి, గుంటూరుజిల్లా**

**మేలుకొల్పు**

స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక ఎంతో మేలుకొల్పుగా ఉన్నది. మేము ప్రభువులో బలపడునట్లు వ్రాస్తున్న ప్రచురణ మాటలకై మీకు మా వందనాలు. సెప్టెంబరు మాస పత్రికలో బలమైన పునాది ఎంతో చక్కగా ఉన్నది. ఇందులో దేవునికి భయపడాలి, తల్లిదండ్రులకు విధేయులై ఉండాలి, కష్టపడి పనిచేయాలి, దయగలిగి ఉండాలి అనే అంశాలు చాలా చక్కగా వ్రాశారు. మీరు వ్రాసే ప్రతీ అంశం ఎంతో ఆధ్యాత్మికంగా ఉన్నది.ఎన్నో ఆధ్యాత్మిక విషయాలు మేము నేర్చుకోగలుగుతున్నాము. ఈ నెల గ.ను.క. పంపుతున్నాము. దేవసహాయంగారు వ్రాసిన బైబిలు వచనాల ఆధారంగా ప్రార్థనలు అనే పుస్తకాన్ని మాకు పంపగలరు.

**- దాట్ల సునీత, ఒంగోలు**

*ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు స్పందన మాస పత్రికను ఎంతగానో ప్రేమిస్తున్నారు. అమెరికా దేశం నుండి శ్రీమతి బ్యూలా తూమాటి గారు సెప్టెంబరు గళ్ళ నుడి కట్టును పూర్తి చేశారు. అన్నీ కరెక్టుగా వ్రాశారు. పూర్తి చేసిన గ.ను.క ను స్కాన్ చేసి వెంటనే స్పందన ఆఫీసుకు ఇమెయిల్ ద్వారా పంపారు. సోదరి బ్యూలా తూమాటి గారికి శుభాభినందనలు.*

*నేను అమెరికాలో ఉన్నపుడు నన్ను ప్రేమతో ఆహ్వానించారు. చక్కని ఆతిథ్యమిచ్చారు. దైవాశీస్సులు. - డా|| దేవ*

**ఆధ్యాత్మిక ప్రమాణాలు**

స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక మాకు ఒక దశాబ్ద కాలముగా వచ్చుచున్నది. ఈ మాసపత్రిక ద్వారా ఆధ్యాత్మిక ప్రమాణాలు ఎన్నో నేర్చుకోగలుగుచున్నాము.

**- శ్రీమతిశారదసాగర్, హైదారాబాద్**

**ఉజ్జీవప్రసంగాలు**

మీ మాసపత్రిక స్పందన చాలా బాగుంది. అందులోని ఉజ్జీవ ప్రసంగాలు నా సేవలో ఎంతో ఉపయోగపడుచున్నవి. దయవుంచి మీ స్పందన ప్రతినెల క్రమంగా పంపగలరు. నా సేవ నిమిత్తం ప్రార్థించగలరు.

**- రెవ.కె.ఆర్. రాజేంద్రకుమార్, రేణిగుంట**





# నిత్యత్వం!

క్రైస్తవ జీవిత పరమార్థమేమిటి? దీనికి ఒకటే జవాబు. దేవుని మహిమ! విశ్వాసి శ్రమలను కావాలని కోరుకోడు. గాని, శ్రమల ద్వారా దేవునికి మహిమ కలిగే పక్షంలో శ్రమలను భరిస్తాడు. క్రైస్తవ శ్రమలవల్ల క్రైస్తవునికి మేలు. ఇతరులకు మేలు, విశేషించి దేవునికి మహిమ! విశ్వాసి పరిస్థితులకు బందీకాడు. దృశ్యములు అనిత్యమైనవి! అదృశ్యములే నిత్యమైనవి! అదే అసలు రహస్యం. నిత్యత్వపు దృక్పథంలో మనము పరిస్థితులను చూడాలి. క్రీస్తుకోసం శ్రమపడుతుండగా నీ అంతరంగ పురుషుడు బలం పుంజుకుంటాడు.



ప్రస్తుతపు మన శ్రమలు రాబోయే మహిమ దృష్ట్యా బహు చులకన అనిపిస్తుంది. శ్రమలు క్షణకాలం. నిత్యత్వపు వెలుగులో విశ్వాసికి ఎన్ని శ్రమలు అయినా, ఎంత కాలమయినా స్వల్పమే! ఒక క్షణానికి నిత్యత్వానికి ఎంత వ్యత్యాసమో ఊహించగలరా?

పక్షి ఈకకు, యినుప ముక్కకు బరువులో ఎంత తేడా! ఈ లోకములోని సంవత్సరాలకు నిత్యత్వానికి అంతే తేడా!

సోదరీ, సోదరులారా, కాలములో మీ భవిష్యత్తును గూర్చి కంగారు పడుతున్నారా? నిత్యత్వపు భవిష్యత్తును పదిలం చేసుకోండి. అందుకే కొలస్సి 3:14 మననం చేయండి. మీరు క్రీస్తుతో కూడా లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకండి. భూసంబంధమైన విషయాలపై మనస్సు పెట్టుకొనవద్దు. మీ జీవము క్రీస్తుతో కూడా దేవుని యందు దాచబడియున్నది. మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరు ఆయన యందు మహిమలో కనబడతారు. యిది నిజం. నిత్యత్వపు వెలుగులో జీవించేవారికి శ్రమలు తప్పవు! మీకు ఆశీర్వాదకరమైన శ్రమానుభూతిని, దేవుడు దయచేయునుగాక! దైవాశీస్సులు!!!

క్రీస్తునందు మీ

**ఆరార్కె**



# మనలో మాట

క్రీస్తునందు ప్రియపాఠకులకు,

అక్టోబరు మాసపు శుభాకాంక్షలు రోమా 8.1 తో మీకు తెలియజేస్తున్నాను. "ఇప్పుడు క్రీస్తు యేసు నందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు. క్రీస్తుయేసు నందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాపమరణముల నియమమునుండి నన్ను విడిపించెను".

ప్రభువును నీ స్వంత రక్షకునిగా ఎప్పుడైతే అంగీకరించావో అంతకు మునుపు నీ మీద ఉన్న శిక్షావిధి అంతా తొలగించబడింది. జీవితంలో ఏదైనా అపరాదభావన నీ మనసును కలచి వేస్తోందా? నీవు గాన నిజంగా పశ్చాత్తాపపడి ఉంటే దేవుని వాక్యం సెలవిస్తోంది, కీర్తన 103.12 – పడమటికి తూర్పుకు ఎంత దూరమో అంత దూరముగా వాటిని చేశాడు అని అంటే తూర్పు పడమరలు ఎప్పుడూ కలువనే కలువవు, నీ పాపములు వాటి ద్వారా వచ్చే శిక్షావిధి కూడా అంతే. మీకా 7.19 – సముద్రము అగాధజలాల్లో పడవేస్తాను అన్నాడు. యెషయ 38.17 – నా వీపు వెనుక వాటిని వేశాను అన్నాడు. చాలాకాలం క్రితం ఏదో పాపం నీ జీవితంలో దొర్లింది. ప్రభువును అడిగావు, ప్రభువు నిన్ను క్షమించాడు, అలా అని ఆయన వాక్యవాగ్దానాలు స్పష్టంగా మనకు చెబుతున్నాయి. కాని ఆ అపరాద భావన నీ మనసునుండి తొలగలేదు, కారణమేమంటే దేవుని వాక్యాన్ని సరైన విధంగా నీవు అర్థం చేసుకోలేదు. వెనుకనున్న వాటిని మరచిపోవాలి.

ఆ మధ్యన ఓ సోదరి తన గాధను వివరిస్తూ ఓ ఉత్తరం రాసింది.

"అన్నయ్యా, నాకు పెళ్లయిన సంవత్సరానికే ఓ పాప పుట్టింది. నా భర్త ఎంతో మంచి వారు. అయితే మా అత్తింటి వారు నేను నల్లగా ఉంటానని సూటిపోటు మాటలతో నన్నెంతో అవహేళన చేసేవారు. చాలా తక్కువ చేసి మాట్లాడే వారు. నాకు పుట్టిన బిడ్డకూడా నల్లగానే పుట్టింది, నేను అనుభవించిన బాధలే నా బిడ్డ కూడా అనుభవిస్తది అనే తొందరపాటు ఆలోచనలో స్నానం చేసేప్పుడు గాలాడకుండా చేసి ప్రాణం పోయేట్టు చేశాను. అందరూ అది నిజమని నమ్మారు, ఆ తరువాత దేవునిదయ వలన ఇద్దరు పిల్లలు మంచి రంగుతోనే పుట్టారు కాని, నేను చేసిన ఆ ఘోరమైన తప్పిదం నాకు నిద్రాహారాలు పట్టనివ్వటం లేదు" అని రాసింది.

దేవుని మహాకృపను బట్టి ఆ సోదరిని ఎంతో కౌన్సిల్ చేయగా ఆ అపరాదభావన నుండి బయటపడగలిగింది. గమనించాల్సిన ప్రాముఖ్యమైన విషయమేమంటే, ఎవరికీ తెలియని ఘోరమైన తప్పులు మీ జీవితంలో జరిగి ఉండొచ్చు! పొరపాట్లు మనుషులే చేస్తారు, దానిని పరిష్కరించుకునే విధానంలోనే మీ ఆధ్యాత్మిక పరిపక్వత ఆధారపడి ఉంటుంది. ఇలాంటి పొరపాట్లు మనం జీవితంలో జరిగినపుడు నిజమైన పశ్చాత్తాపంతో వేడుకున్నపుడు ప్రభువు క్షమిస్తాడు. అంతే కాదు ఆయన మరచిపోతాడు కనుక మనము కూడా మరచిపోవాలి. చాలా సార్లు నీ గత పాపాలను నీవు మరచిపోలేకపోటానికి గల కారణం దేవుడు నిన్ను క్షమించినా నిన్ను నీవు క్షమించుకోలేక పోవటం!!

మన శత్రువు సైతాను గురించి మనకు తెలుసు కదా. "సహోదరుల మీద నేరము మోపువాడు" ప్రకటన 12.10. నీ గతాన్ని దేవుడు క్షమించాడు అని విశ్వసించి నీవు మరచిపోకపోతే సైతాను నీ మీద ఆ గతవిషయాలన్నీ నేరాలుగా మోపుతూనే ఉంటాడు.

ప్రభువైన యేసు క్రీస్తు వారి పవిత్రమైన, ప్రశస్తమైన, విలువైన రక్తముద్వారా ప్రతివిధమైన శిక్షావిధినుండి నీవు విడుదలనొందావు. ఈ సారి సైతాను నీ పాత విషయాలను జ్ఞాపకం చేస్తే గట్టిగా చెప్పు "క్రీస్తుయేసునందున్న నాకు ఏ శిక్షావిధి లేదు". హల్లెలూయా!

క్రీస్తునందు మీ సోదరుడు

**దేవసహాయం దండల**

**ప్రభువు చిత్తప్రకారము**
**2008 ఫిబవ్రరి లో**
**దైవజనులు ఆచార్య ఆరార్కె గారి**
**80 వ పుట్టిన రోజు**
**పత్ర్యేక కృతజ్ఞత సభ**
**పార్ధించండి! పాల్గొనండి!!**



*నాలుగు సంవత్సరాలకు ఒక సారి వచ్చే ఆచార్య ఆరార్కె మూర్తి గారి పుట్టిన రోజు 2008 ఫిబ్రవరి 29 న రానున్నది. అంత మాత్రమే గాక అప్పటికి దైవజనునికి 80 సం॥ రాలు వస్తాయి. దేవునికి స్తోత్రాలు!!*

*ఈ శుభసందర్భంగా ప్రత్యేక కృతజ్ఞత సభ ఏర్పాటు చేయాలని దైవజనుని కుటుంబ సభ్యులు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలలోని ఆత్మీయ కుటుంబం, శ్రేయోభిలాషులు, మిత్రులు అందరూ కోరుకుంటున్నారు. మీరూ ప్రార్ధించండి, పాల్గొనండి.*

*ఆరార్కెగారితో మీ ఆధ్యాత్మిక అనుభవాలను, అలాగే దైవజనునితో మీరు తీయించుకున్న ఫోటోలు ఏవైనా ఉంటే సిద్ధం చేసుకోండి. ఈ సందర్భంగా ప్రత్యేక సావనీర్ ఒకటి విడుదల చేయాలని ప్రార్ధిస్తున్నాము. మరిన్ని వివరాలు రానున్న సంచికలలో మీకు తెలియజేస్తాము.*

*అలాగే ఆరార్కె గారి కలం నుండి వెలువడనున్న అనుదిన ఆధ్యాత్మిక ధ్యానమాలిక "యేసుతో ప్రతిరోజు" అనే శ్రేష్టమైన ఆధ్యాత్మిక గ్రంధాన్ని విడుదల చేయనున్నాము. ప్రార్ధించండి. ఎదురుచూడండి.*

**మరిన్ని వివరాలకు**

***స్పందన, పోస్టు బాక్స్ 415, విజయవాడ 52002.***







# మన కర్తవ్యం

ఆచార్య ఆరార్కె

**ప్రభువు రాకడవరకు ఓపిక కలిగి వుండాలి.**
**యాకోబు 5:7-16 చదవండి.**

అంటే ఎలాంటి ఓపిక? పళ్ళ బింకంతో బలవంతాన మనోభావాలను అణిచి పెట్టుకుని వుండమనా? ఇది ఆత్మ నిగ్రహం. దెబ్బకు ఎదురు దెబ్బ తీసే ప్రవృత్తి మానుకోవాలి. అదను చూచి కాటెయ్యటం కాదు. ఒకని మీద ఒకడు కక్షసాధింపు చర్యలకు పూనుకోవద్దు.

## జాగ్రత్త

గమనించాలి. ప్రభువు వొస్తున్నాడు. మరి, మీరిదేమిటి? ఒకరిపట్ల ఒకరికి ఎందుకీ పగలు? న్యాయాధిపతి వాకిట నిలిచియున్నాడు. క్రైస్తవులైన మీరేం చేస్తున్నారు? ప్రభువు వచ్చేస్తున్నాడు. కక్షలు, పగలు భయంకరమైనవి. పగ, కసి అనేది ఏ భాషలోనైనా చెడ్డ మాటలే! కక్ష అనేది మురికిపెంట, బురద. అందులో పోర్లాడే వాడు మానవ పంది!

పగలు, కార్పణ్యాలు, ఆవేశాలు, మనుషుల జీవితాన్ని పాడుచేసి విడుస్తాయి. లోపల్నుంచి మనిషిని నరుక్కుంటూ వస్తాయి. లోపల్నుంచి కేన్సరు తినేసుకుంటూ వస్తుంది. కోపం, పగం, కక్ష ఎప్పుడో ఒకప్పుడు ఈ తలంపులు ప్రతి మనిషిలోకి వస్తాయి. రాగానే మనసు వేడెక్కి పోతుంది. హృదయం పులిసి పోతుంది. ఆత్మ మలినమై పోతుంది.

అలా జరగనియ్యకూడదు. ఓపిక కలిగి వుండాలి. లేకపోతే మీ జీవితమంతా పాడైపోతుంది. నీ మనసు గాయ పడిందనుకో. దానిని వెంటనే ప్రభువుకు అప్పగించివెయ్యి. అప్పుడవి సైజులో తగ్గిపోతాయి. కుంచించుకుపోతాయి. ప్రభువు నీ ఆలోచనల్ను సరిదిద్దుతాడు. సరైన దృక్పథం నీకు అలవడుతుంది.

వాటిని నీలోనే అట్టిపెట్టుకున్నావంటే అవి పెరుగుతాయి. రాను రాను పెద్దవవుతాయి. నీవు పెద్దవాడివవుతున్న కొద్దీ, అవి అదే అనుపాతంలో పెరుగుతాయి.

**మాదిరి**

10,11 వచనములు, అలనాటి ప్రవక్తలను మాదిరిగా పెట్టుకోండి. వారి శ్రమానుభవమే మన ఓపికకు మాదిరి. సహించిన వారే ధన్యులు. యోబు సహనం ఎంత గొప్పది! ఆయన జాలి, కనికరం అమోఘమైనవి. సహనం, ఓపిక, తాలిమి మనకుండాలి. నేర్చుకోవాలి. ఆధ్యాత్మికంగా, భౌతికంగా కూడా సహనశీలం గొప్ప సుగుణం.

**ఒట్లు**

ఇప్పుడు 12వ వచనం ధ్యానించండి. ఆ రోజుల్లో ఒట్లు పెట్టుకోవటం పరిపాటి. ప్రతి వ్యవహారంలోనూ వొట్లు పెట్టుకునే వారు. యూదుల మధ్య దేవుని పేరట శపథం చేశాడంటే యిక దానికి తిరుగు వుండదు. దేవుడి పేరు లేని వొట్లు నిలువవు. అయితే కొందరు యుక్తిపరులు ఎలాంటి మాటలు ప్రయోగిస్తారంటే దేవుడి పేరు వాడరు గాని పరోక్షంగా దేవుడు అందులో వున్నట్లే ధ్వనిస్తుంది. ఇదంతా చిట్టచివరికి హాస్యాస్పదమని రుజువై తీరుతుంది. పిల్లలు ఒక చెంప ఒట్టుపెట్టు కుని, మరో చెంప ఉట్టిదేలే అంటారు. అమ్మ తోడు అని. ఇదో పిల్లలాట.

**సహవాసం**

యాకోబు 5:13-16 వరకూ చదవండి. దేవుడు నీతో సహవాసాన్ని కోరుతున్నాడు. ప్రార్థనలో దేవుని ఉద్దేశ్యమేమిటంటే దేవుడు నీతో మాట్లాడ గోరుతున్నాడు. నీవు చెప్పేది వినగోరుతున్నాడు. నీతో సమయం గడపాలని కోరుతున్నాడు. శ్రమ, సంతోషం, రోగం, అన్ని పరిస్థితుల్లో నీతో ఉండగోరు తున్నాడు. నీకు ఏమీ చెప్పటానికి లేదనుకో, అప్పుడు గూడా దేవుడు నీతో వుండాలని చూస్తున్నాడు. అప్పుడప్పుడు పరిస్థితులు నీ అదుపులో వున్నట్లు అనిపిస్తుంది. దేవుడక్కర్లేదులే ఇది నేనే చూసుకుంటాను అనుకుంటావు కదూ! ప్రేమ తాత్కాలికం కాదు. ప్రేమకు షరతులుండవు. ప్రేమ కష్టనష్టాలలో కూడా అంటిపెట్టుకుని వుంటుంది. నీ ప్రార్థన జీవితం ఎలావుంది?

**ప్రార్థన**

శ్రమలొస్తే ప్రశాంతంగా ప్రార్థించు. కష్టాలు, కడగండ్లు, సమస్యలు, అన్యాయం ఇవన్నీ నిన్ను శ్రమపెడతాయి. నీవు సంతోషంగా వున్నావా? సుఖంగా వున్నావా? దేవునికి స్తుతులు చెప్పు! ఇదే చైతన్యం రోజంతా నీలో వుండాలి. ప్రార్థన లేకుండా మనం బతకలేము. దేవునికీ మనకూ మధ్య సమాచార ప్రకటన విధానం ఆగిపోకూడదు. మనం సేవించే దేవుడితో సంభాషించకుండా ఎలా రోజంతా బతకగలం చెప్పండి?



**స్వస్థత**

దేవుడు స్వస్థపరుస్తాడా? అవును గాని, ఈ అంశంలో పలు విధాల అభిప్రాయాలున్నాయి. ప్రార్థిస్తే, రోగం పోతే నీకు భక్తి వున్నట్లు, రోగం నయం కాకపోతే నీకు భక్తి లేనట్లు కొందరను కుంటారు. ఈ విషయంలో ఒక్కటి గ్రహించాలి. దేవుడు సార్వభౌముడు. సర్వజ్ఞుడు. ఆయన ఇష్ట ప్రకారం, ఆయన చిత్తం చొప్పున సమస్తమూ జరిగిస్తాడు. యేసు ప్రభువు అందర్నీ స్వస్థపరిచాడు. విశ్వాసమున్నా, లేకపోయినా ప్రతి ఒక్కరికీ స్వస్థత వచ్చింది. అయితే దేవుడు ఇప్పుడు గూడా స్వస్థపరుస్తాడా అని ప్రశ్న! నిస్సందేహంగా దేవుడు ఈ రోజున గూడా స్వస్థపరుస్తున్నాడు.

ప్రార్థిస్తాము, దేవుడు స్వస్థపరుస్తాడు. ఆయన యిష్టం. ప్రార్థన చేసి స్వస్థతపొందే అధికారం మనకిచ్చాడు. అయితే పాపాలు ఒప్పుకొని ఆత్మలో శుద్ధిగలిగి దేవుని ఎదుట ప్రణమిల్లాలి. ఇదేమీ దేవుడితో బేరంకాదు. పాపాలు ఒప్పుకోవటం అత్యవసర ప్రక్రియ. నీ స్వస్థత అక్కరను ఆయనకు నివేదించుకోవాలి. ఈ విషయంలో నిరుత్సాహ పడవద్దు. నిన్ను నీవు శిక్షించుకోవద్దు. ఇతరులు నీకు తీర్పు చేయనియ్యవద్దు. నీ జీవితం దేవుని చేతిలోవుంది. నీకూ, ఆయనకూ సరియైన సంబంధం వుండేట్లు చూచుకో! ఆనందంగా హాయిగా వుండు. నీ జీవితం యేసుతో పెనవేసుక పోవటం గొప్ప సాహసం! దేవుడు నీకు కావాలి. ఈ విషయం నీవు స్వయంగా నిర్వహించు కోవాలి. దేవునితో ఎడతెగక మాట్లాడుతూ వుండాలి.

ప్రభువు సన్నిధిలో నీవైపు నీవు ఒక్కసారి చూచుకుంటే పదిసార్లు ప్రభువువైపు చూడు. ప్రభువు ముఖంలోకి చూడు. ఆయనమాట విను. సైతాను నిన్ను శోధిస్తుంటే ప్రభువుకు "రిపోర్టు" చెయ్యి. సైతానును గద్దించు. నిరోధించు. ఎదిరించు, ధిక్కరించు. ఏమంటావు? దైవాశీస్సులు.

## ఆరార్కే గాన సందేశాలు
### ఈ మాసపు పాట


**జీవనదీ ప్రవహిస్తున్నది**
**అది చెప్పినది వినుమా**
**జీవనది ప్రవహిస్తున్నది**
**అమృతం ఒలికిస్తున్నది**
**జీవనది, సజీవనది ॥జీవ॥**


**జీవనది ఒక పాట**
**రక్షణాభ్యుదయమగు మాట**
**పాట, మాట ప్రతినోట**
**రమ్యరాగరంజితమై**
**స్రవించు ఊట ॥జీవ॥**

**నది ఒడిగా ప్రవహిస్తున్నది**
**నా మది పరవశమవుతున్నది**
**ఈ నదీ తడిసిన ప్రతి చోట**
**జలచరములు నిరంతరం**
**జీవించు చుండును ॥ జీవ॥**

**గానం - నిత్య సంతోషిణి**

***(దేవగానాలు -1ఆల్బమ్‌లో రికార్డు చేయబడింది)***




## దేవగానాలు - 1, పాటల వివరాలు

1. **దేవా నీవెంతైనా నమ్మదగినవాడవు**
   రచన - డా॥ దేవ,
   గానం - సురేఖామూర్తి
2. **మనసా ఎందుకే నీకింత తొందర?**
   రచన - ఆచార్య ఆరార్కే
   గానం - నిత్యసంతోషిణి
3. **ఆరాధింతుము దేవా**
   రచన -ఆచార్య ఆరార్కే
   గానం - యేసుపాదాలు, సురేఖ
4. **గొప్పవాడే యేసు గొప్పవాడే**
   రచన - ఆచార్య ఆరార్కే
   గానం - సురేఖామూర్తి
5. **జీవనది ప్రవహిస్తున్నది**
   రచన - ఆచార్య ఆరార్కే
   గానం - నిత్యసంతోషిణి
6. **నా కన్నీరు నా నిట్టూర్పు**
   రచన-ఆచార్య ఆరార్కే
   గానం-యేసుపాదాలు, బృందం
7. **నమ్మదగినవాడు ఇమ్మానుయేలు**
   రచన - ఆచార్య ఆరార్కే
   గానం - సురేఖమూర్తి
8. **ప్రభుయేసే నా ప్రియకాపరి**
   రచన - డా॥ దేవ
   గానం - నిత్యసంతోషిణి

## దేవగానాలు - 2, పాటల వివరాలు

1. **నా ఆశలు తీర్చిన యేసయ్యా**
   రచన - డా॥ దేవ
   గానం - సోదరి హేమాజాన్
2. **యేసు వచ్చాడు, యేసు వస్తాడు**
   రచన - ఆచార్య ఆరార్కే
   గానం - సీవెన్సన్, బృందం
3. **ఆనందింతు నీ యందే**
   రచన - డా॥ దేవసహాయం
   గానం - స్టీవెన్సన్, శిల్పవీణ
4. **రావయ్యా నా ఇంటికి యేసయ్య**
   రచన - డా॥ దేవసహాయం
   గానం - కె. జాన్ మోజెస్
5. **యేసు రాజా నమోనమామి**
   రచన - ఆచార్య ఆరార్కే
   గానం - హేమాజాన్
6. **క్రిస్మసుకు ప్రభువైన రక్షక నా**
   రచన - డా॥ దేవసహాయం,
   గానం - స్టీవెన్సన్, బృందం
7. **అందరికీ దేవుని పోలిక వుంది**
   రచన - ఆచార్య ఆరార్కే
   గానం - దినేష్
8. **లోకాశలు నాకు లేవు**
   రచన - ఆచార్య ఆరార్కే
   గానం - స్టీవెన్సన్

*ఈ ఆల్బమ్ సి.డి లు గాని కేసెట్లు గాని కావల్సిన వారు స్పందనకు రాసి తెప్పించు కోవచ్చు. ఒక్కో సి.డి వెల రు. 40 లు, ఒక్కో కేసెట్ రు. 30 లు*

*(స్పందన చందాదారులకు ప్రత్యేక తగ్గింపు)*

*స్పందన, దుర్గాగ్రహారం,విజయవాడ - 2*



ధ్యానం



# దేవుని తీర్పు !!

డా॥ దేవసహాయం దండల

**యౌవ్వనుడా, నీ యౌవ్వనమందు సంతోషపడుము, నీ యౌవన కాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండనిమ్ము, నీ కోరిక చొప్పునను నీ దృష్టి యొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము. అయితే వీటన్నిటిబట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపకముంచు కొనుము.**
*ప్రసంగి **11:9.***



ఈ మాటలు యౌవనస్థులను ఉద్దేశించిన మాటలు. పై వచనంలోని మొదటి భాగం మాత్రమే చదివితే బైబిలు విలాసవంతమైె జీవితానికి, తుచ్ఛమైన సుఖములను అనుభవించటానికి అనుమతిస్తుందని పిస్తుంది. హృదయము అన్నిటికంటే మోసకరమైనది గనుక సాధారణముగా శరీరకార్యాలనే ఆశిస్తుంది. కంటికి ఇంపైన దానిని కోరు కొంటుంది. నేటి సమాజంలోని యువతకు ఈ యుగసంబంధమైన దేవత (సైతాను) గ్రుడ్డితనము కలుగజేసి మంచి, చెడుల భేదము తెలియనివ్వకుండా వారి మనో నేత్రాలకు గ్రుడ్డితనము కలుగజేసి వారిని తన మార్గములో ఈడ్చుకొనిపోతున్నాడు. అయితే అదే వచనంలోని చివరి భాగం "అయితే వీటన్నిటిని బట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెస్తాడని జ్ఞాపకముంచుకో" అని చెబుతోంది. కనుక బైబిలు వాటిని అనుమతించక, హెచ్చరిస్తుందని అర్ధమవుతుంది. ఈ మాసంలో తన హృదయానుసారంగా నడచిన ఒక వ్యక్తి, తన దృష్టికి సరియైన రీతిగానడచిన ఒక స్త్రీని గురించి ధ్యానించి, హెచ్చరించ బడదాం.

## ఏశావు

ఒక్క పూట కూటికొరకు తన జ్యేష్టత్వపు హక్కును అమ్మివేసిన ఏశావు భ్రష్టుడని బైబిలు చెబుతోంది. (హెబ్రీ 12:16). ఏశావు శ్రేష్టమైన వాటిని చులకనగా ఎంచి తన హృదయంలో ఉద్భవించిన భావోద్రేకాల్ని బట్టి

నడుచుకున్నాడు. ఇంటికి పెద్ద కుమారునిగా, పిలువబడిన ఉన్నత ఉద్దేశ్యాలకు భిన్నంగా ప్రవర్తించాడు. శరీరం యొక్క కోరికలను నెరవేర్చుకొనుటకు శరీరాశను అనుసరించి ప్రవర్తించుచు ఈలోక పౌరుడై పోయాడు. (ఎఫెసీ 2:3). తనకున్న జేష్టత్వపు హక్కును, ఆధిక్యతలను ఉద్దేశపూర్వకంగా తృణీకరించాడు. కమ్మటి రుచి, వాసన నిచ్చే కలగూర వంటకముతో తన కడుపు ఆశ తీర్చుకోవటం కోసం ఏశావు గొప్ప క్రయం చెల్లించుకున్నాడు. "నేను చావబోతున్నాను కదా! ఈ జ్యేష్టత్వము నాకెందుకు?" అన్నాడు. ప్రియమైన యౌవనుడా "రేపు చనిపోతాము కనుక ఇవ్వాళ తిని, త్రాగి సుఖిద్దామనే'' నేటి సమాజంలో కలిసిపోతున్నావా? (1కొరింథీ 15:32). మనుష్యులొక్కసారే మృతి పొందా లని, తరువాత తీర్పు ఉన్నదనే సత్యాన్ని మరచి పోతున్నావా? ఏశావు తన ఆకలిని తీర్చుకొనుటలో ఆనందించి, తన హృదయవాంఛ ప్రకారం నడుచుకున్నాడు. తన కడుపే తన దేవుడై పోయింది. సమయం అవకాశం అన్నీ గతించి పోయిన తర్వాత ఏశావు తన తండ్రి ముందు మోకరించి "నా తండ్రీ, నా యొద్ద ఒక దీవెనయే ఉన్నదా? నా తండ్రి నన్ను, నన్ను కూడా దీవించుమని" ఎలుగెత్తి ఏడ్చెను. (ఆది 27:28). మోసకరమైన తన హృదయాను సారంగా నడుచుకొన్నాడు కనుక ఒక దీవెన కూడా దొరకలేదు.

## దీనా

యాకోబు కుమార్తెయైన దీనా తన దృష్టికి సరియైనదనిపించిన మార్గంలో నడిచింది. (ఆది 34:1). "........దీనా ఆ దేశపు కుమార్తెలను చూడవెళ్లెను" ఇది ఆమె చేసిన సాహసకార్యము. తమకు కలిగిన ఒకే ఒక కుమార్తె కనుక ఆమెను బాధపరచటం ఇష్టలేక తల్లిదండ్రులు ఆమెను ఆపకుండా పోనిచ్చారు. ఈ దినాల్లో కూడా ఒకే సంతానం గల తల్లిదండ్రులు వారి ఏకైక బిడ్డ అడిగినదేదైనా దానికి అడ్డు చెప్పక యాకోబు వలే గారాబం చేస్తారు. ఏదైనా జరగరానిది జరిగితే వారు మనోవేధనతో కుమిలి పోతుంటారు.

''అతని తండ్రి (దావీదు) ....... ఎప్పుడునూ విచారించి అతనికి నొప్పి కలుగ జేయలేదు." (1 రాజు 1:6). ఆదోనియా సౌందర్యవంతుడవటం చేత దావీదు అతణ్ని అతి గారాభం చేశాడు. ఆ గారాభంతో అదోనియా రాజైన సొలొమోనుకు ఎదురు తిరిగాడు. పిల్లల మానసిక, శారీరక ప్రవర్తన ఎలా వుందో తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలి.

దీనా కన్నులు వింతైన స్థలాలవైపుకు ఆకర్షించబడ్డాయి. ఆ స్థలము విగ్రహారాధన పాపపు క్రియలతో నిండిపోయివుంది. (నిర్గమ 18) తన కుటుంబము ఈ భూమి మీద పరిశుద్ధాత్ముడైన దేవునికి ప్రతినిధులమనే విషయాన్ని నిర్లక్ష్యం చేసి యౌవనస్థురాలై



దేశాన్ని చూడటానికి వెళ్ళింది. ఈ కాలపు యువత వారికి ఆకర్షణీయమైన వాటిని చూచుటకు విసుగుచెందరు కానీ దేవుని మందిరంలో ఒక రోజు గడపమంటేనే, లేక బైబిలు ఓ గంటసేపు చదవమంటేనే ఎంతో విసుగు కనపరుస్తారు. బయట ప్రపంచంలోని ప్రతి ప్రదేశంలో సైతాను రకరకాల ఆకర్షణలు ఏర్పాటు చేశారు. ఈ మధ్య సెల్‌ఫోన్‌ల ద్వారా నేరుగా చెవిలోనికే చెడు సాహిత్యం, పాటలు చొప్పిస్తున్నాడు. మనం వద్దనుకున్నా దాన్ని నిరోధించలేక పోతున్నాం. వాటి ప్రభావం మనపై పడకుండా చూచుకోవాలి. దీనా చూడటానికి వెళ్ళి శాపాన్ని, తీర్పును, మరణాన్ని తెచ్చుకుంది.

ప్రియమైన యౌవనస్థుడా, సోదరీ! సంతోషపడుము గానీ నీ కోసం తీర్పు కాచుకొని వుందనే సత్యాన్ని మరువకు.

## స్మరణ చేసుకో

"నీ బాల్య దినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము" (ప్రసంగి 12:2). అనేకమంది వృద్ధాప్యంలో దేవుణ్ని నమ్ము కుందాం లే!, వయసులో వున్నప్పుడు సుఖ భోగాల్ని అనుభవించాలనుకుంటారు. బాల్య దినాల్లో సృష్టికర్తను గుర్తు చేసుకోవాలని బైబిలు చెబుతోంది. యోసేపు జీవితంలో పోతీఫరు భార్యచే శోధించబడ్డాడు కానీ సృష్టికర్తను జ్ఞాపకము చేసుకొని, ఆయన పరిశుద్ధుడని ఎరిగి, "నేనెట్లు ఇంత దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందు" నని ఆమెతో చెప్పాడు. (ఆది 39:9) ప్రియమైన యువతీ, యువకులారా! శోధన ఎప్పుడైనా సంభవిస్తే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము. ఆయన పరిశుద్ధుడైన దేవుడు. "నేను పరిశుద్ధుడనై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడి.'' (1పేతురు 1:16). దైవాశీస్సులు!!

## సెప్టెంబరు గనుక జవాబులు

**అడ్డం :** 1.గోధుమ 3. మేలని 5. తరము 6.వాప్ర(ప్రవా) 9.రక్తము 10. నెరవేరిన 11.సలమ్మ 12.శవము 13. రక్షణ 15. దినము 17. సుమణగు (గుణమను) 18.ఆశ 19.భాషాను 21.చేట 23. లయమై 24. ప్రశస్త 26.సేమరాయిము 27. రయమున 28. సుచె 29. యత్నము

**నిలువు :** 1.గోపురము 2. మతము 3. మేము 4.నివార 7. ప్రవేశము 8. జనము 10.నెమ్మది 11.సణగు 13. రము 14. క్షణము 16.నమ్మను 17. సుగ్గుచేసెను 18. ఆకాశము 19. భయము 20. షామై 22. టమచె (చెమట) 24. ప్రయత్న 25. స్తన్యము



# ప్రసవ వేదన

**లియొనార్డ్ రేవెన్ హిల్**

*"దేవా నాకు సంతానన్నివ్వు, లేక పోతే నేను చస్తాను" అనే ప్రార్థనాక్రందన వినిపించటంలేదెందుకిప్పుడు? ఈ రోజున ఉజ్జీవపు అక్కర ఎంతో వుంది. పాతాళ ద్వారాలు ఈ దుష్టతరం వైపు తెరచుకుని వున్నాయి. మాకు ఉజ్జీవం కావాలంటాము గాని, వుజ్జీవం యాంత్రికంగా దానంతట అదే వస్తుందనుకుంటాము. దేవుడు తన శక్తిని యాంత్రికం చేయలేదు. నేటి మత విషయక యంత్రాంగానికి దేవుడు తన శక్తిని పరిమితం చేయడు కూడా.*

*ఒక శిశువు జన్మించాలంటే కొన్ని నెలలు భారమూ, ప్రసవవేదన పడాలి గదా! అలాగే ఆధ్యాత్మిక శిశూదయం కూడా! యేసు ప్రభువు సంఘం కోసం ప్రార్థించాడు. గాని, ఆ సంఘం ఆధ్యాత్మికంగా జన్మించాలంటే యేసు ప్రభువు వేదనతో చనిపోవలసి వచ్చింది. పౌలు కూడా విశ్వాసంలో అనేకులకు తండ్రిగా వున్నాడు. ప్రార్థించటమే కాదు, వాళ్ళకోసం ప్రసవవేదన పడ్డాడు.*

### ఆధ్యాత్మిక జన్మ !

క్రైస్తవ జీవితాన్ని జీవించాలంటే మనం ప్రార్థన చెయ్యాలి అంటాము గాని, మనం క్రైస్తవ జీవితాన్ని ప్రార్థనకొరకే జీవిస్తున్నాము. "మీరు నాయందు నిలిచివుంటే ...... వెదుకుదురు" అంటాడు ప్రభువు. ప్రార్థన అంటే అడగటం మాత్రమే కాదు. అంతకు మించింది. పరిశుద్ధాత్మకు మనలను సంపూర్తిగా లోబరచేదే ప్రార్థన. ప్రార్థన ద్వారానే పరిశుద్ధాత్మ మనలో, మన ద్వారా పనిచేయగలుగుతాడు. ఆదికాండములో జీవము గలిగిన ప్రతిదీ తన సంతతి చొప్పున విస్తరించినట్లు చదువుతాము. తిరిగి జన్మించిన ప్రతి వ్యక్తీ మరొకరిని ఆధ్యాత్మికంగా కనవద్దా?

సువార్తికులు చాలా సార్లు ఇతరులపట్ల ఎంతో మెప్పును పొందుతుంటారు గాని నిజంగా ఆ మెప్పుకు తగింది వాళ్ళలో ఏమీ లేదు అనేకులు ప్రార్థన చేస్తే దేవుడు ఫలితాన్నిచ్చాడు. అందులో సువార్తికుని గొప్పేముంది? రేపు విశ్వాసులకు తీర్పు ఉంటుంది తెలుసా? ఆ రోజు మనం ఆశ్చర్యపోయే విషయం ఒకటి జరుగుతుంది. ఆ రోజు ఎవరో అనామకులైన శిష్యులకు ఎక్కువ బహుమానాలు పోతాయి. మనం చేయవలసిన విధంగా ప్రార్థన చేయలేకపోతే దేవుడు మన



బలహీనత గ్రహించగలడు. ప్రార్థన కోసం తీరిక లేకుండా వుంటే దేవుడు క్షమించడు.



శాస్త్ర విజ్ఞానం శిశు ప్రసూతిని సులభ తరం చేయగలిగింది గాని శిశువు గర్భంలో వుండాల్సిన నవమాసాల గడువునేమీ శాస్త్ర పరిశోధన తగ్గింప జాలదు. అలాగే మన బోధకులు గూడ సులభ పద్ధతులు కనిపెట్టి ఆత్మలు సునాయాసంగా బలిపీఠం దగ్గరికి వచ్చేట్టు చేయబూనుకుంటున్నారు. గాని సోదరుడా, అద్భుతం జరగక ముందు నిజమైన ఉజ్జీవం, ఆధ్యాత్మిక జననం రావాలి. వీటికి ఎంతో ప్రసవ వేదన కలగాలి.

### ఆధ్యాత్మిక ప్రసవవేదన !

శిశువు పుట్టగానే తల్లి శరీరం నుండి వేరుచేయబడుతుంది. అలాగే ఉజ్జీవం పొందిన శరీరం, ఆధ్యాత్మిక ప్రసవ వేదనలో సంఘంలో ప్రత్యేకించబడి వుంటుంది. తనకు శిశువు కలుగబోతున్నాడన్న నిరీక్షణలో తల్లి తన ఆహారాన్నే మరిచిపోతుంది. పుట్టబోయే పాప కోసం తనను తానే మరచిపోతుంది కూడా! అలాగే ఆహారాన్ని గురించిన శ్రద్ధ అంతరిస్తుంది. ప్రేమ మనలను నిలువెల్లా తినివేస్తుంది. ప్రభువు సన్నిధిలో మౌనంగా వుండటం జరుగుతుంది. సంఘుపు వంధత్వానికి సిగ్గిల్లిన విశ్వాసులకు ఈ అనుభవం కలిగి తీరాలి.

గొడ్రాండ్లుగా వుండి దేవుని కృపతో సంతానాన్ని కన్నవాళ్ళు గొప్ప వ్యక్తులను బైబిలులో పరిచయం చేశారు. శారా, హన్నా, రాహేలు, రూతు, ఎలిజబెత్ వంధ్యలు కన్న శిశువులు ఆధ్యాత్మిక వీరులు! ఈ స్త్రీలు వంధ్యలు గానే చనిపోవలసి వస్తే, మనం ఎలాంటి అద్భుత వ్యక్తులను కోల్పోయి వుండే వాళ్ళమేమో ఊహించండి.

16వ శతాబ్దంలో నాక్సుగారు ప్రార్థించారు. "ప్రభువా నాకు స్కాట్లాండు దేశాన్నివ్వు, లేకపోతే నేను చనిపోతాను." అని ఆక్రందన చేశాడు. నాటి యురేవియాలోని ఉజ్జీవాన్ని గురించి విన్నారా? జింజెర్ డార్ఫ్ అనే వ్యక్తిలో ఆధ్యాత్మిక ప్రసవవేదన ఆరంభమై, ఒక శతాబ్దం పాటు విజృంభించింది. ఆ ఉజ్జీవంలోంచి ఒక గొప్ప మిషనరీ ఉద్యమం మొదలైంది. ఆ ఉద్యమం భూదిగంతాల వరకూ వ్యాపించింది.

### ఆధ్యాత్మిక కుటుంబ నియంత్రణ !

బోధకుడికీ సంఘానికి ప్రార్థించటానికి తీరిక చిక్కటం లేదు కదూ! యేసు క్రీస్తు కంటే ఎక్కువపని వున్నట్టుంది వీళ్ళకు! దేవుని కోసం కొంత కాలాన్ని, సమయాన్ని మనమివ్వగలిగితే, దేవుడు మనకు కాలానికి, స్థలానికీ అతీతమైన ఆత్మల నిస్తాడు. విశ్వాసులకు ఆధ్యాత్మిక వంధత్వం ప్రాప్తించిందేమిటి? ఇది శ్రమకు కారణమవుతోంది. ఆధ్యాత్మిక కుటుంబ నియంత్రణ మహా పాపం! ఇది గుర్తించిన నాడే ఉజ్జీవం రాగలదు. అప్పుడే ఆధ్యాత్మికమైన కానుపులు కలుగుతాయి. ఉజ్జీవానికి వ్యాపారపు తంతు కుదరదు. ఉజ్జీవం రావాలంటే ఆధ్యాత్మిక ప్రసవవేదనే నీవు చెల్లించాల్సిన వెల! ప్రభువు మిమ్మును దీవించును గాక!

# What is Evangelism?

## INTRODUCTION

1. The work of the local church has often been described as threefold...

a. Edification - equipping the saints for ministry

b. Benevolence - meeting the needs of destitute brethren

c. Evangelism - spreading the good news of Jesus Christ to the lost



2. The organization and worship of the local church naturally focus attention on...

a. Edification - the office of elders (pastors) speaks to the work of building up the saints

b. Benevolence - the office of deacons along with weekly contribution speak to supplying the needs of the saints

3. Unless frequent attention is given to Evangelism, it can become easy for churches...

a. To focus solely on edification and benevolence

b. To neglect evangelistic efforts both as congregations and as individuals [To neglect evangelism is harmful to the spiritual life of the church. That we might not neglect this important duty, let's take this opportunity to address the question..]

## I. WHAT IS EVANGELISM?

### A. CONSIDER THREE GREEK WORDS...

1. The Greek word translated gospel is euaggelion - cf. 1 Co 15:1



2. The Greek word translated preach is euaggelizo - cf. 1 Co 15:1

3. The Greek word translated evangelist is euaggelistes - cf. Ac 21:8

### B. NOTE THEIR CLOSE ASSOCIATION...

1. The word gospel (euaggelion) means "good news"

2. The word preach (euaggelizo) means "to bring good news"

3. The word evangelist (euaggelistes) means "one who declares good news"

4. In the NT, to "evangelize" refers to bringing the good news of Jesus Christ - cf. 1 Co 15:1-4

[Evangelism is sharing the gospel about Jesus Christ. To appreciate the role of evangelism in the church and the lives of Christians, let's look a bit closer...]

## II. EVANGELISM IS SHARING THE GOSPEL

### A. AS COMMANDED BY JESUS...

1. Evangelism is sharing the gospel, just as Jesus commanded

2. In the Great Commission, first given to His apostles - Mk 16: 15-16

3. He wants the good news proclaimed to every person in the world!

### B. BY PREACHERS...

1. Evangelism is sharing the gospel, by preachers who were also known as evangelists

2. Like the apostles did on the day of Pentecost - cf. Ac 2:36-38

3. Like the evangelist Philip did, both to groups and to individuals - cf. Ac 8:12,35

### C. BY ALL CHRISTIANS...

1. Evangelism is sharing the gospel, by all Christians and not just evangelists

2. As mentioned following the persecution at Jerusalem - Ac 8:5

3. For our duty as the people of God is to proclaim His praises - 1 Pe 2:9-10

4. Thus we should be ever prepared to give a reason for our hope in Christ - 1 Pe 3:15

### D. BY CHURCHES SENDING...

1. Evangelism is sharing the gospel, by churches sending forth preachers

2. Preachers need to be sent that others may hear - Ro 10:11-15

3. Just as the church in Antioch of Syria sent Barnabas and Saul - Ac 13:1-3

### E. BY CHURCHES HELPING...

1. Evangelism is sharing the gospel, by churches helping those who are preaching

2. Paul received help time and again from churches like Philippi - Ph 1:3-5; 4:15-16

3. They helped Paul preach else where "without charge" - cf.2 Co11:8




## 1. బేతని గృహములోని ఆధ్యాత్మిక లక్షణాలు

1. మరణ, పునరుత్థానములు. యోహాను 11
2. పరిచర్య, భోద (ఇన్‌స్ట్రక్షన్స్). లూకా 10.38
3. ఆరాధన, సహవాసము. యోహాను 12
4. ఆశీర్వాదము, ఆరోహణము. లూకా 24

***బేతని ఇంటిని దర్శించిన యేసయ్య మీ ఇంటిని దర్శిస్తే.....***

(1) పాపాలు క్షమించబడతాయి. లూకా 7.36-50, (2) రక్షణ ఇస్తాడు. లూకా 19. 5-10 (3) ఆరోగ్యాన్నిస్తాడు. మార్కు 1.30,31, (4) ఆదరణ ఇస్తాడు.. లూకా 8. 49-56 (5) అవసరతలు తీరుస్తాడు. యోహాను 2.1-11, (6) యజమానిగా ఉంటాడు. లూకా 22. 7-12, (7) స్నేహితునిగా ఉంటాడు. లూకా 10.38-42, (8) కన్నులు తెరువబడి, ఆయనను గుర్తిస్తారు. లూకా 24.29-32, (9) పునరుద్దరింప చేస్తాడు. యోహాను 20.26-29

ఆయన నీ గృహంలో ఈ విధంగా ఉన్నాడా? ఆయనను లోపలికి ఆహ్వానించు. ప్రకటన 3.20

**2. విందు**

(1) ఆహ్వానించిన ఉద్దేశ్యము - "ఆయనకు విందు చేయుటకు", నన్ను జ్ఞాపకము చేసుకొనుటకై దీనిని చేయండి. లూకా 22. 19-20, 1 కొరింథీ 11.23-26

(2) అతిథులు - "ఆయనతో కూడా" - ఎక్కడ ఇద్దరు ముగ్గురుఉంటారో వారితో ఆయన ఉంటాడు. మత్తయి 18.20

**3. అభిషేకము**

మరియ ఏమి చేసింది?

(1) ప్రభువైన యేసును ఎంతగానో ప్రేమించింది. 1 కొరి 16.22, 1 యోహాను 5.19

(2) విలువైనది ప్రభువు కోసం తెచ్చింది. - ప్రేమను త్యాగంతో కొలుస్తారు.

- దేవుడు లోకాన్ని ప్రేమించి తన ప్రియకుమారుణ్ణే ఇచ్చాడు.
- యేసు మనల్ను ప్రేమించి తన ప్రాణాన్నే ఇచ్చాడు. మనం దేవుణ్ని ఎంతగా ప్రేమిస్తున్నాము?

(3) తన మహిమను ఆయన పాదాల దగ్గరకు పెట్టింది.

- 1 కొరింథీ 11.15 - స్త్రీకి తల వెంట్రుకలు మహిమ లేదా ఘనత



(4) ఇల్లు అత్తరువాసనతో నిండినది. ఆరాధనతో మన గృహాలు నిండిపోవాలి.

(5) ఆయన మాటలను, రాకడను సరిగ్గా అర్థం చేసుకున్నది. మత్త 26.12, యోహాను 12.7 - నా భూస్థాపన కోసం చేసింది.

కారణం. లూకా 10.39 ఆయన పాదముల చెంత నేర్చుకున్నది. మత్త 11.29 నాయొద్ద నేర్చుకొనుడి. మరియ ఆయనను గురించి నేర్చుకున్నది.

**4. యూదా సణుగు వ.4** - శరీరానుసారమైన వ్యక్తి ఆరాధన విలువను తెలుసుకోలేడు.

(1) ఫరో - లోకానికి గుర్తు "మీరు సోమరులు, మీరు సోమరులు" నిర్గ 5.17

(2) శరీరానుసారులైన క్రైస్తవులు "ఈ నష్టమెందుకు?" మత్త 26.8

(3) "మతభేదము" ప్రధానయాజకులు, న్యాయవాది.

*ఆయనకివ్వలేనంత ప్రశస్తమైనది మనజీవితాల్లో ఏమైనా ఉన్నదా?*

**4. ప్రభువు మెప్పు** 7-9 వ., మత్తయి 26.10-13

(1) ఆమె ఏమి చేయగలిగిందో అదే చేసింది. గొప్ప మెప్పు ఆమె అందుకున్నది. మార్కు 14.8

(2) చరిత్రలో శాశ్వతంగా ఉండిపోయేట్టుఆజ్ఞఇవ్వబడింది.

మత్త 26.13 "సర్వలోకమందు.." - ఆరాధనకు ప్రభువిచ్చిన విలువ ఇది.

యోహాను 4.23, 24 ఆయనను ఆరాధించు వారు ఆత్మతో, సత్యముతో ఆరాధించాలి.

---------------

## నూతన విశ్వాసులు

**1) నూతన సృష్టి** 2 కొరి 5.17 క్రీస్తునందు నూతన సృష్టి

రోమా 6.3,4 నూతన జీవము పొందు టకు క్రీస్తుతో కూడాలేపబడ్డారు

**2) ఆధ్యాత్మిక జీవితంలో శిశువులు** 1 కొరి 3.1 క్రీస్తునందు పసిబిడ్డలు

1 కొరి 3.2 ఆత్మసంబంధమైన పాలను కోరుకోవాలి. హెబ్రీ 5. 12-14, ఆత్మలో ఎదగాలి.

**3) క్లిష్టపరిస్థితి** - పాతజీవితానికి, క్రొత్త జీవితానికి ఎప్పుడూ సంఘర్షణ - అయితే ప్రభువు మీతో ఉన్నాడు, ఆయన ఆత్మ మిమ్ములను బలపరుస్తుంది. ఎఫె 4.14

మత్తయి 4. 1-11 ప్రభువును శోధించిన సైతాను నిన్నూ శోధించ వచ్చు - ప్రభువు శోధనను జయించినట్టే దేవుని వాక్యము ద్వారా నీవూ జయించు. 1 పేతురు 5.8

### నూతన విశ్వాసులు ఏం చేయాలి?

**1) దేవునికి ప్రథమస్థాన మివ్వాలి.** మత్తయి 22.37, మత్తయి 6.33

**2) దేవుని వాక్యాన్ని చదవాలి.** 1 పేతురు 2.2. అపొకా 17.11

**3) ప్రార్థనలో పట్టుదలకలిగి ఉండాలి.** హెబ్రీ4. 14-16, ఫిలిప్పి 4. 6,7

**4) దేవునిపిల్లల సహవాసంలో ఉండాలి** హెబ్రీ 10.24, 25, అపో 2.42, 20.7

**5) ఇతరులతో నీ నూతన ఆధ్యాత్మిక అనుభవాలను సాక్ష్యంగా చెప్పాలి. వారిని ప్రభువు చెంతకు నడిపించాలి.** అపొ. కార్య 1.8

*యువస్పందన*



# రేపటి పౌరులు

**శ్రీమతి సుజాత సమర్పణ్**

***ప్రపంచంలో మన దేశం యవ్వన దేశం. బాలలు ఎక్కువగా వున్నది, భారత దేశంలోని 50 శాతం కంటే ఎక్కువ బాలలే వున్నారు.***

నేటిబాలలే రేపటి పౌరులు. మన దేశం, మన రాష్ట్రం, లేదా మన కుటుంబం మనం అంతా కూడా సుఖంగా, సౌఖ్యంగా ఉండాలనే కోరుకొంటూ వుంటాం. దేశమంటే ఏమిటి? మనుష్యులమే. అయితే బాలలు చక్కగా ఎదిగి, మంచి విషయాలు నేర్చుకొన్న ప్పుడు చక్కటి పౌరులుగా తయారవుతారు. మనం కోరుకొనే శాంతిని పొందుతాము. అందుకే బైబిల్లో ఎన్నో వాక్యాలు, మన కోసం వ్రాయబడిన సామెతల్లో "బాలుడు నడువ వలసిన త్రోవను వానికి నేర్పుము, పెద్దవాడయినప్పుడు దానినుండి తొలగిపోడు" అని.

ప్రతీ తల్లిదండ్రులు తమ బిడ్డల్ని చక్కగా పెంచాలని బాగా చదివించి పై స్థాయిలో తమ బిడ్డల్ని చూసుకోవాలనే ప్రగాఢ కోరికలను కలిగియుంటున్నారు.

తమ బిడ్డల్ని మిషనెరీలుగా, బోధకులుగా తయారు చెయ్యాలని, దేవునికి సమర్పించుకొనే తల్లిదండ్రులెందరో కూడా ఉన్నారు. తల్లిదండ్రులుగా ఉండడం అనేది దేవుడిచ్చిన దివ్య అవకాశం, అది దేవుని పిలుపు.

ఒక విద్యార్థిగా ఈ బాల్యదశ లో ఎంతోకష్టపడి చదవవలసిన పరిస్థితి బాలలపై వుంది. శారీరక క్రమశిక్షణ ఎంతో అవసరం. ఉదయాన్నే లేవడం, కాలకృత్యాలు తీర్చుకోవడం, బైబిల్ చదవడం, ఒకనోట్‌బుక్ పెట్టుకొని వ్రాసుకోవడం ఎంతో మంచి అలవాటు. తరువాత స్కూల్ పాఠాలు చదువుకోవడం, వ్రాసుకోవడం వీటికి చక్కటి ప్రణాళిక, ప్లానింగ్ వుండాలి. బాగా గుర్తుంచుకోండి. ఒక రోజును చక్కగా Plan చేసుకొంటే ఆ రోజు చేయాల్సిన పనులు, చదువుకోవాల్సిన పాఠాలు గాని విజయవంతంగా ముగించగలుగుతాము. అందుకే మన Planning SMART గా వుండాలి అంటారు. ఇక్కడ స్మార్ట్ అనే మాట ఇలా వివరించవచ్చు.

S - Specific - ఏ Subject, లేదా, ఏది ముందుచేయాలి అనేది.
M - Meaningful - అర్థవంతంగా Plan చేసికోవాలి.
A - Attainable - ఆ రోజుకి చేరుకోగలిగినవి (సరిపోయేవి).
R - Realistic - నిజాయితీగా, ఆ రోజు చెయ్యగలిగినవి.
T - Tangeable - కావాలంటే మార్చుకొనేలా, మృదువుగా.

మీ జీవితం గురించి లేదా ఒక్క రోజు గురించిగాని సరైన ప్లానింగ్ లేకపోతే మీకు తెలిసిగాని తెలియకుండా గాని మరో విషయాన్ని ప్లాన్ చేసుకుంటున్నారు, అదేమిటో తెలుసా? "ఫెయిల్యూర్". చేజేతులా నీ జీవితాన్ని ఫెయిల్ చేసుకుంటున్నావన్నమాట.

పోయిన సమయం తిరిగిరాదు, అందుకే ప్రసంగి అంటున్నాడు "దుర్దినములు రాకముందే వీటియందు నాకు సంతోషము లేదని చెప్పు సంవత్సరములు రాకముందే నీ బాల్య దినముల యందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము" అంటే సమయముండగానే విషయాలు సరిచేసుకోవాలి.

అయ్యో! మా తల్లితండ్రుల మాట వినుంటే, మేమిలా వుండం అని బాధ పడేవాళ్ళని ఎంతోమందిని మనం చూస్తున్నాం. వయస్సులోకి వస్తున్న (teenage) ప్పుడు తల్లిదండ్రులు చెప్పే సూచనలను, మాటలను వినాలి ఎందుకు చెప్తున్నారో అర్థం చేసుకోవాలి. ఎందుకంటే మన తల్లి తండ్రులకంటే మన మంచిని కోరేవారెవరు ఈ లోకంలో ఉండరు.

### *టీనేజర్స్ - డేంజర్ ఉంది!!*

15 సంవత్సరాలు వచ్చేసరికి శరీరంలోకలిగే మార్పులు (హార్మోన్ల ప్రభావం వల్ల) వల్ల ఒకరిపట్ల ఒకరికి ఆ కర్షణ కలుగుతుంది. అయితే దేవుడు మానవునికి ఇచ్చిన విచక్షణాజ్ఞానంతో ఎవరి హద్దుల్లో వారు వుండాలి. అందుకే దేవుని వాక్యం అనే పాలతో మనం శక్తిని పొందినప్పుడు మనలో విచక్షణాజ్ఞానం మేల్కొని మన హద్దుల్లో ఉండడానికి అవకాశం ఉంది. దేవుడు మానవుని ఒక రాబోట్‌లా చేయలేదు. స్వాతంత్ర్యాన్ని ఇచ్చాడు. అయితే ఆయన్నుంచి మనం ప్రతిరోజూ శక్తిని పొందాలంటే, మంచినే ఎంచుకోవాలంటే వాక్యం. ప్రార్థన అనే క్రమశిక్షణను అలవాటుగా చేసుకోవాలి. కీర్తనల్లో "నీ వాక్యం నా పాదములకు దీపము నా త్రోవకు వెలుగై యున్నది" అని వ్రాయబడినది. దేవుని నడిపింపు, దీపపు వెలుగు వంటిది ప్రతీ అడుగులోను మనతో వుండి మనలను నడిపిస్తుంది. "నిత్యము తోడైయుండి నడిపించే దేవుడు" అని బైబిల్లో ఆయనగూర్చి ఎన్నిసార్లు వ్రాయబడివుంది.

### *నీ గురించి నీవు తెలుసుకో!*

విద్యార్థులంగా, మనం మనల్నిమనం analysis చేసుకోవాలి. SWOT analysis అంటారు. పేపరు మీద మీరనుకుంటున్న మీ బలాలు, బలహీనతలు యధార్ధంగా రాసుకోవాలి.

మనకున్న ప్లస్‌పాయింట్స్‌ను చూచుకొంటే కొన్ని సార్లు మనకే ఆశ్చర్యమేస్తుంది. అబ్బా! నాలో ఇన్ని తలాంతులున్నాయా? సహకరించేవారు చాలామంది నాకున్నారే! కొందరికున్నట్టు ఫైనాన్సియల్ ప్రాబ్లమ్స్ నాకు లేవే! ఆశ్చర్యపోతాము.

అన్నిటికంటే ఎంతో బలమైన దేవుడు మనతో నుండి నడిపిస్తానని ఎన్నో వాగ్దానాలు చేసాడు. కాబట్టి ప్రతీ వ్యక్తికి ఒకే ఒక బాల్యం, ఒకే యౌవ్వనం, ఒకే వృద్ధాప్యం ఈ మూడు దశలలో ఏదశా తిరిగి రాదు. కాబట్టి, చక్కటి బాల్యాన్ని యవ్వనాన్ని (విద్యార్థిదశను) పాడు చేసుకోవద్దు. నేటి దినాల్లో అన్ని అందుబాటులో వుంటున్నాయి. ఏది చదవాలన్నా, ఏ పని చేయాలన్నా, కష్టపడి చదవాలి. కష్టపడకపోతే దేన్ని మనం సాధించలేము.

అలాగే మన బలహీనతలు - వాటిని ఎలా అధిగమించగలం. ఏంచేయాలి. ఎవరి సహకారాన్ని కోరాలి. వేటికి, ఎవరికి దూరంగా ఉండాలి. ఏదైనా విషయంలో భయముందనుకోండి. దేవుని వాగ్దానాలను ఆశ్రయించాలి. మన బలహీనతల్లో తన బలాన్నివ్వటానికే యేసయ్య సిలువలో చనిపోయాడు. ప్రతివిధమయిన శారీరక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక

బలహీనతల్లో ప్రభువు తన బలాధిక్యాన్ని కనపరుస్తాడు. యూత్ మీటింగ్‌లకు, అవకాశమున్నపుడల్లా హాజరవుతూ ఉండాలి. మనకంటే ముందు ఆ సమస్యలగుండా వెళ్లినవారు తమ సాక్ష్యాలను పంచుకుంటున్నపుడు జాగ్రత్తగా వినాలి. పరిష్కారాన్ని తెలుసుకుని ఫాలో కావాలి. అక్కడ నీకంటే పెద్దవారు, ఆధ్యాత్మిక పరిపక్వస్థితిలో ఉన్నవారి కౌన్సిలింగ్ కూడా తీసుకోవాలి.

### పిరికితనం కూడదు

చాలామంది విధ్యార్ధులు ఏదో పెద్ద పొరపాటే చేస్తారు. అయితే ఒక్కమాట! అది నీకు పెద్ద పొరపాటు గాని నీ దేవునికి కాదు. ప్రభువును క్షమించమని అడిగితే నీకెంత పెద్ద పాపమయినా ప్రభువుకది చిన్నదే! క్షమిస్తాడు. పరిస్థితులను సరిచేస్తాడు. 1 దినవృ 7.14 దేశాలనే స్వస్థపరచగలిగిన దేవుడు.

దేవుడి గొప్పతనాన్ని గుర్తించలేక చాలా మంది సైతాను మాయలో పడి ఆత్మహత్యా ప్రయత్నాలు, ఆలోచనలు చేస్తూఉంటారు. అలాంటి ఆలోచనలకు నీ మనసులో చోటిస్తే సైతానుకు లోబడినట్టే!

### మంచి స్నేహితుడు

నీకు స్నేహితులున్నారా?! తప్పక ఉంటారు. కొందరు మంచి స్నేహితులు, కొందరు స్వార్ధ బుద్ధితో స్నేహం చేసేవారు. తేడా వస్తే పరమ శత్రువుగా మారిపోయే స్నేహితులు కూడా ఉంటారు. కాని మన ప్రభువైన యేసయ్యకంటే మించిన మంచిస్నేహితుడు మరెవ్వరూ ఉండరు. నీ కోసం ప్రాణం పెట్టిన ప్రేమామయుడు. మరణాన్ని గెలిచి తిరిగిలేచిన జయశీలి. ఆయనుండగా మనకు భయమెందుకు?

యువజనమా, యేసయ్యను ప్రేమించు! ఆయన్ను నీ హృదయంలోకి ఆహ్వానించు! యేసయ్యనే ఆరాధించు! నీ హృదయవాంఛలన్నీ నీ ప్రభువు తీరుస్తాడు. మే గాడ్ బ్లెస్ యు!!!

## సెప్టెంబరు గ.ను.క ఆల్‌కరెక్టు రాసిన వారు

కె. సురేష్‌బాబు- ఒంగోలు, జంపా కోమలదేవి -విజయవాడ, హెచ్. ఫ్లారెన్సమ్మ -చిన్నదోర్నాల, యన్. అరుణకుమారి-గిద్దలూరు, కె. శశీల్య, వై. ఎస్తేరమ్మ, వై. మాణిక్యం-కంచికచర్ల, బి. ఆనీమేరి, డి. షాలేముకుమారి -హైదరాబాద్, యాదల నిరీక్షణకుమార్ - ప్రకాశంజిల్లా, కె. సమూవేలు - తాడేపల్లిగూడెం, హెచ్. సరళమ్మ, పి. యన్. భాగ్యవతమ్మ- గిద్దలూరు, కె. విజయ-తెనాలి, మేర్సిలారెన్స్ - కాకినాడ, పి. ధనమ్మ -మదనపల్లె, శ్రీమతి దీనా క్రిష్టఫర్, కె. కనకమ్మ- హన్మకొండ, జె. ప్రసాదరావు-గోకవరం, కె. దేవదానము-నెల్లూరు, యం. జె. ఎవాంజిలిన్ -గాజువాక, వి. ఫ్లారెన్స్- దొండపాడు, యం. కృష్ణాబాబు -విజయవాడ, టి. సుగుణమార్కు- వరంగల్, రూతు ఆమోసు-కనిగిరి, భారతి దేవప్రియం - కడప, ఎస్. ఎఫ్. కస్తూరిభా -మదనపల్లె, ఎస్. జయమణి- ఎమ్మిగనూరు, టి. సువర్ణరాజరత్నం, ఎ. మునిరాజు- కడప, ఫెయిత్ రాజామణి- మైలవరం, కె. విమల- కొత్తవలస, జి. పాల్- కలశపాడు, కె. చిట్టెమ్మ, యన్. మార్తమ్మ -గుంతకల్, కె. పి. రామన్న-పాణ్యం, యం. స్వర్ణలత ఏంజల్- కర్నూలు, టి. శాంతిరత్నం- ఏలూరు, డి. డి. డి. ఎ. మణి - విశాఖ, కె. సుధారాణి - విజయనగరం, యం. లీలమ్మ, డి. సునీత- ఒంగోలు, జయమ్మ లాబాను, ఎ. యస్. ప్రభావతి -గుంతకల్, సి. సుశీలమ్మ-కర్నూలు, యన్. సత్యవతి- తూ॥గో॥జిల్లా, జి. విమల ప్రభావతి-బద్వేల్, యం. రోజమ్మ- యర్రగుంట్ల, ఐ. జెర్మియా - ఖమ్మం, కె. పుష్పలీల- తెనాలి, జేన్ ఆనంద్- డోన్, ఆలూరి నవమ్మ-పొదిలి, సునీలత- ములపర్రు, కె. విమల - హైదరాబాద్, జి. రిబకమ్మ - కలశపాడు, బాప్టిస్టు ఫ్రీస్టు, సిహెచ్. హెప్సిబా- కృష్ణాజిల్లా, సిహెచ్. కస్తూరిభాయి- చీరాల, జి. భారతి ఆండ్రూస్- చింతగుంట, జి. హేమలత -రాజంపేట, ఎస్. జమీను- ఒంగోలు, డి. సామ్యుల్- తిరువళ్ళూరు, యం. మేరి-కె. కొత్తపాడు, వి. జయమణెమ్మ, జి. యన్. సునీతరావు, జి. కె. యల్. సుగుణమ్మ -బద్వేల్, యన్. సత్యనారయణ- విశాఖ, జి. దెబోరాడేనియల, శ్రీమతి శారదసాగర్, సి. రాజకుమారి - హైదరాబాద్.





*26 వ పాఠము*

# బైబిలు సిద్ధాంత సత్యాలు

## పాతనిబంధన కాలములో పరిశుద్ధాత్మ యొక్క పరిచర్య

*"శక్తి చేతనైనను, బలముచేతనైననుకాక నా ఆత్మచేతనే.... అని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" . జెకర్యా 4:6. పరిశుద్ధాత్మ త్రిత్వములోని దైవాంశ సంభూతుడును, నిత్యుడునై యున్నాడు. ఆయన యెల్లప్పుడు వుండును. పరిశుద్ధాత్ముని ప్రత్యేక కార్యమును విశ్వాసులలో ఆయన శాశ్వత నివాసం పెంతెకొస్తు సమయమమందు ప్రారంభమైనప్పటికిని పాతనిబంధన కాలములో గూడ పరిశుద్ధాత్మ ముఖ్యమైన కార్యములను జరిగించాడు. పాతనిబంధన గ్రంధములోని లేఖనములలో ఆత్మను గురించి తరచుగా చెప్పబడినది. ప్రాముఖ్యమైన పరిచర్యలను పరిశుద్ధాత్మ జరిగించెను.*

### సృష్టిలో పరిశుద్దాత్మ పని

1. సృష్ట్యారంభములో దేవుని ఆత్మ జలములపై అల్లాడుచుండెను. పరిశుద్ధాత్మను గురించి చెప్పబడుట యిదే మొదటి పర్యాయము. ప్రప్రథముగా పరిశుద్ధాత్మను గురించి చెప్పబడినది యిక్కడనే. ఆది 1:2 సృష్టియందలి మహత్కార్యములను పరిశీలించి, కవియైన దావీదు మహారాజు యీలాగు గానం చేయుచున్నాడు. "నీవు నీ ఊపిరిని విడువగా అవి సృజింపబడును" కీర్తన. 104:30.

2. మానవుని సృజించుటలో పరిశుద్ధాత్మ ఒక పాత్రను వహించెను. ఆది 1:26 వచనము పరిశీలించినచో, త్రిత్వం తమలో తాము ఆలోచన చేసికొని మానవుని సృజించినట్లు తెలియుచున్నది. యోబు 33:4లో. మానవుడు దేవుని ఆత్మ వలన సృజింపబడినట్లు వ్రాయబడినది.

### పాపియైన మనుష్యునితో పరిశుద్ధాత్మ వాదించెను

1. నోవహు కాలములో ఆత్మ మనుష్యులతో వాదించెను. కాని ఆత్మ

యెల్లప్పుడు వాదించడని దేవుడు సెలవిచ్చుచున్నాడు. ఆది 6:3.

2. పాపులైన ఇశ్రాయేలు జనాంగముపట్ల దేవుని ఓర్పును, ప్రవక్తల ద్వారా ఆత్మచేత వారు హెచ్చరించబడుటను గూర్చి నెహెమ్యా సాక్ష్యమిచ్చు చున్నాడు. నెహెమ్యా 9:30,31.

3.దావీదు మహారాజు తన పాపపు స్థితిని గ్రహించిన తరువాత. తన యొద్దనుండి ఆత్మను తీసివేయకుమని దేవుని ప్రార్థించుచున్నాడు. కీర్తన 51:11.

## దేవుడేర్పరచుకొనిన వ్యక్తులను పరిశుద్ధాత్మ ఆవరించెను

ఒక ప్రత్యేక విధినిర్వహణకై దేవుడు యెవరిని యేర్పరచుకొనెనో, వారిలో పరిశుద్ధాత్మ ప్రవేశించి, వారి పరిచర్యలో జ్ఞానమును శక్తిని అనుగ్రహించెను. కొన్ని ప్రాముఖ్య సాదృశ్యములు క్రింద నుదహరింపబడినవి.

***1. బెసలేలు :*** నిర్గ 31:1–5. ప్రత్యక్షపు గుడారమును దైవ నిర్ణయ ప్రకారము నిర్మించుటను. అందులోని వుపకరణ ములు దైవసంకల్పం చొప్పున సిద్ధం చేయుటకును, బెసలేలు అతనిని దేవుడు ఆత్మ పూర్ణునిగా చేసెను.

***2.*** **మోషే** మరియు ఇశ్రాయేలీయులలో నుండి **డెబ్బదిమంది పెద్దలు.** సంఖ్యా 11:16,17 మోషేకు అనుగ్రహింపబడిన ఆత్మనే, ఇశ్రాయేలీయులలో డెబ్బది మంది పెద్దలలో ప్రవేశించి, వారు అరణ్యములో తమతమ విధులు నిర్వహించుటకర్హులుగా చేసెను.

***3.యెహోషువ :*** సంఖ్యా 27:18. ద్వితి 34:9. యెహోషువ ఆత్మ పూర్ణుడును, జ్ఞాన వివేకములు గలవాడునై యుండెను.

***4. ఒత్నీయేలు :*** న్యాయ. 3:10 ఇశ్రాయేలీయులను రక్షించుటకును, వారికి న్యాయము తీర్చుటకుగాను, దేవుని ఆత్మ ఒత్నీయేలు మీదికి వచ్చెను.

***5. గిద్యోను*** : న్యాయా. 6:34, ఇశ్రాయేలీయులను మిద్యానీయుల నుండి విడిపించుటకై యెహోవాషువ ఆత్మ గిద్యోనును ఆవేశించెను.

***6. యెఫ్తా :*** న్యాయ 6:34. ఇశ్రాయేలీయులను మిద్యానీయుల నుండి రక్షించుటకు యెహోవా ఆత్మ యెఫ్తా మీదికి వచ్చెను.

***7. సంసోను:*** యెహోవా ఆత్మ సంసోనును ప్రేరేపించ నారంభించెను. ఆత్మ అతని మీదికి బలముగా వచ్చెను. న్యాయ 13:25, 14:6.

***8. రాజైన సౌలు:*** 1 సమూ 10:6. సౌలురాజైనప్పుడు యెహోవా ఆత్మ అతని మీదికి బముగా దిగివచ్చెను. 1 సమూ 10:10. సౌలు అవిధేయత వలన యెహోవా ఆత్మ అతనిని విడిచిపోయెను. 1 సమూ 16:14.

***9. రాజైన దావీదు :*** 1 సమూ 16:13. సమూయేలు దావీదును రాజుగా నభిషేకించినప్పుడు యెహోవాఆత్మ అతని మీదికి బలముగా వచ్చెను.



***10. యహజియేలు :*** 2 దిన 20:14. యెహోవా ఆత్మ యీ ప్రవక్త మీదికి దిగి వచ్చెను. తత్ఫలితముగా యెహోషాపాతు కాలములో యూదా గోత్రికులకు గొప్ప జయము కలిగెను.

***11. యెహెజ్కేలు :*** యెహెజ్కేలు 2:2, యెహోవా ఆత్మ యీ ప్రవక్త మీదికి వచ్చి యితనికి ప్రవచించువరమును ప్రసాదించెను.

***12. దానియేలు :*** దాని 4:10–12. యెహోవా ఆత్మ దానియేలులో నుండి అతనికి జ్ఞానమును వివేకమును అనుగ్రహించెను.

***13. మీకా:*** మీకా. 3:8.మీకా ప్రవక్త యెహోవా ఆత్మచేత నింపబడెను.

## పరిశుద్ధాత్మ పంపబడునను వాగ్దానము పాత నిబంధన గ్రంధములోనున్నది.

1. క్రీస్తు మీద ఆత్మ నిలచివుండునని ప్రవచింపబడినది.యెష 11:1,42 1,61:1 2. కడవరి దినములలో సర్వజనుల మీద ఆత్మ కుమ్మరింప బడునని ప్రవచనం చెప్పుచున్నది. యోవేలు 2:28–32.

3. అంత్య దినములలో పరిశుద్ధాత్మ బలముగా పనిచేయునని దేవుడు వాగ్ధానము చేసియున్నాడు. ఇందు మూలముగా ఇశ్రాయేలీయులు మారుమనస్సు పొంది పశ్చాత్తాప్త లగుదురు. జెకర్యా 4:6, 12:10. హగ్గయి.2:2–7, యోవేలు 2:28–32. లో చెప్పబడిన ప్రవచనము పెంతెకొస్తు దినమున కొంత మట్టుకు నెరవేరినది. అంత్యదినములలో ఇశ్రాయేలీయులు యెహోవావైపు తిరిగినప్పుడు యీ ప్రవచనం సంపూర్ణముగా నెరవేరును.

## పాతనిబంధన లేఖనములు పరిశుద్ధాత్మ ప్రేరేపణ వలన వ్రాయబడినవి

1. ప్రవక్తలు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని వాక్యమును పలికిరి. 2పేతు 1:21.

2. ప్రవక్తలు విచారించి పరిశోధించగా, పరిశుద్ధాత్మ వారికి దైవ సత్యములను బయలుపరచెను. 1 పేతు 1:10–12.

3. పాతనిబంధన గ్రంథములోని కొన్ని ప్రవచనములను పరిశుద్ధాత్మ తాను స్వయముగా ఉచ్చరించెను. హెబ్రీ 3:7; 10:15,16. అపో.28:25.

4. యెహోవా ఆత్మ దావీదు మాటలాడిన అతనిచే దేవోక్తులను పలికించెను. 2 సమూ 23:2,3.

వచ్చే సంచికలో....
**యేసు క్రీస్తు - పరిశుద్ధాత్మకు గల సంబంధము**

మహిళా స్పందన

# నెరవేరిన కల



## శ్రీమతి గ్రేస్ విజయు

***సామెతలు 19:17 బీదలను కనికరించువాడు యెహోవాకు అప్పిచ్చువాడు. అసహాయులను ప్రేమించడానికి దేవుడు స్పందించే హృదయాన్ని దేవుడు వాడుకుంటాడు.***
***సామెతలు 14:31 బీదలను కనికరించువాడు ఆయనను ఘనపరచును***
***సామెతలు 22:2 ఐశ్వర్యవంతులు దరిద్రులను కలిసియుందురు.***
***మార్కు 9:23 నమ్మువానికి సమస్తము సాధ్యమే***

పేదలను ప్రేమించే మేరీ వయస్సు 13 సంవత్సరాలు మాత్రమే. తన స్కూలు వారంతా చైనా మిషనేరీ ట్రిప్పు వినోదయాత్ర ఏర్పరచారు. మేరీ తల్లిదండ్రులు రీటా, డేనీలు దైవ ప్రీతి, దయగల మనస్సున్న కుమార్తె పేదలను ఆదుకునే తపన గుర్తించి చైనా వెళ్లడానికి ప్రోత్సహించారు.

వినోద యాత్రా సమయం రానే వచ్చింది. అవసరమైన వస్తువులతో పాటు తనుదాచుకున్న మంచి ఆట బొమ్మలు, అందమైన బహుమతులు. తనకు (కురచైన) మంచి ప్రాకులన్నీ భద్రంగా పెట్టెలో దాచుకుంది. చైనాలో అందమైన దృశ్యాలతోపాటు అనాథ శరణాలయాల్ని దర్శించింది. ఆనందంగా తిరిగి యిల్లుచేరింది. ఊపిరి సలుపనిరీతిగా ఎన్నో కబుర్లు ఊరించి చెప్పసాగింది.

“అమ్మా, వింతైన కట్టడాలు, ఎత్తైనభవనాలు, అందమైన వివిధ రంగుల వస్త్రధారణతో చైనా అమ్మాయిలు చాల సరదాగా ఉన్నారు. అన్నిటికి మించిన ఉత్తేజాన్నిచ్చిన అనుభవం కేవలము అనాథ శరణాలయంలో పసిపిల్లలే. నాకు చాల ఏడ్పు వచ్చింది. నాకు మీరున్నట్లు వాళ్ళకు అమ్మ నాన్న లేరు. కానీ ఆనందంగా బోసినవ్వులతో మాతో ఆటలు ఆడారు. మేము పాటలు పాడి, బహుమతులందించి ప్రార్థించి వచ్చాము. వారిని వదిలిరావాలనిపించలేదు. యింత మంచి అనుభవం పొందడానికి కారణం మీరు నన్ను చైనా పంపడమే నేనెంతో కృతజ్ఞత కల్గి ఉన్నాను. దేవుడు, మీరు చల్లని మనస్సుగలవారే.

తల్లి రీటా మేరీని కౌగిలిలోకి లాక్కొని ముద్దుపెట్టుకొని, “మేరీ, నీవు భవిష్యత్తులో మంచి అమ్మగా ఉంటావు. పసిపిల్లల పెంపకం చాల కష్టం. నిద్రాహారాలు మాని కనిపెట్టి పసిబిడ్డలను పెంచడంలో మెళుకువలన్నీ ఆడపిల్లగా తెలిసికోవడం తప్పదు. హమ్మయ్యా. నాకా బాధలన్నీ తప్పాయి. నీవు, తమ్ముడు, జేక్ పెద్దవాళ్ళయ్యారు కదా” అంది. రీటా పిల్లలు పెద్దవాళ్ళయ్యాక భర్త డేనీతో ఎక్కువ కాలం హాయిగా సరదాగా గడిపేస్తుంది. రీటాకు కోరిన జీవితం దేవుడిచ్చాడనీ ఆనందంగా కుటుంబ సమేతంగా ప్రభువు ప్రేమతో, సేవలో సాగిపోతున్నందుకు సంబరపడింది.



“అమ్మా, నేనే విషయం అడుగుతాను, దయచేసి కాదనకమ్మా. అమ్మా, నేను చైనాలో చూచిన అనాథ బాలికల పసిముఖాలే నన్ను వెంటాడుతున్నాయి. వారందరిలో కనీసం ఒకరికైనా అమ్మ, నాన్న, ఇల్లు అనే మంచి కుటుంబ వ్యవస్థను అనుభవించే అవకాశం కల్పించాలి. అలా చేయాలంటే మనం ఒకర్ని దత్తుతీసుకుని పెందుకుందామమ్మా” అంది మేరి. రీటా ఫక్కున నవ్వసాగింది.

“అమ్మా, మేరీ, నేను పసిపిల్లల బాధ్యతలు తీసికోలేను. నీ కోరిక మార్చుకో” అన్న తల్లి మాటలకు అంగీకరించలేక దుఃఖంతో ఏడ్వసాగింది. ఎంత ఓదార్చినా ఉపశమనం లేక పోగా చాల బెంగతో గడపసాగింది మేరీ.

జాలిగల మనస్సున్న మేరీ పట్ల జాలితప్ప ఏమీ చేయంలేని రీటా ఆలోచించసాగింది.

సరే తండ్రియినా దయ చూపకపోతాడా అని తలంచి, రీటా తండ్రిని కూడా బ్రతిమిలాడింది. నాన్న కూడ చాలాచిరాకు పడ్డారు.

“అది అసాధ్యమైన పని మేరీ” అన్నారు.

“ప్రతి చిన్న పిల్లలకు తల్లిదండ్రులు చాలా అవసరము. వారు అనాథలు. మీరు కూడా వారి పరిస్థితి అర్థం చేసుకోవాలి. ఔనా? మనము క్రీస్తు ప్రేమ ఎరిగినవారమేకదా! తల్లి దండ్రుల నిరాకరణ మేరీని తీవ్రంగా గాయపర్చింది. భోజనపు బల్లదగ్గర నుండి ఏడుస్తూ తన గది చేరి దేవుని ప్రార్థించ సాగింది. తల్లి రీటా మరొకసారి గతంలో తన జీవితాన్ని జ్ఞాపకం తెచ్చుకుంది. రీటా ఒక అనాథయే. తన కండ్లు, జుట్టు రంగు పెంచుకున్న తల్లి దండ్రులకు వ్యతిరేకంగా ఉంటాయి. తనను పెంచిన క్రైస్తవ తల్లి దండ్రులు ప్రేమామయులు. తన జీవితం నేను తన బిడ్డ మేరీ ద్వారా సవాలును ఎదుర్కొంటుంది. రీటా మరొక సంతానాన్ని పొందే వయస్సుంది. కానీ ఆలోచన లేదు.

అనుకోనిరీతిగ ఆ వారాంతరము కుటుంబసమేతంగా రీటా తల్లిదండ్రులను పరామర్శించడానికి వేరే ప్రాంతం తరలివెళ్ళారు. మేరీ, జేక్ యిద్దరికీ తాత, అమ్మమ్మల యిల్లంటే ప్రాణం. అందమైన ప్రకృతి దృశ్యాలతో ఆనందిస్తూ పెంపుడు జూలీ కుక్కతో ఆడుకోవడం, పొలంలో షికారు చేయడం ఎంతో యిష్టం. మేరీకి అమ్మమ్మతో చెప్పే కబుర్లు బోలెడున్నాయి. చైనా వార్తలతో సహా, అనాథశరణాలయం దర్శించడం, అమ్మనాన్నలతో చెప్పిన అభ్యర్థన నిరాకరణ తనను తీవ్రంగా బాధించడం వివరంగా చెప్తూ, అమ్మమ్మ చెబితే తన అమ్మ తప్పక అంగీకరించి పెంపకానికి చైనా పాపను చెల్లెలిగా తెచ్చుకొని ఆడుకోవాలని మేరీ కోరిక వెల్లడిచేసింది.

“అమ్మా మేరీ, నీకు సున్నితమైన మనస్సుంది. కాని మీ అమ్మకు పసిపిల్లలను పెంచే ఓర్పు, ఓపిక, వయస్సు లేదు. వీలు పడదులే” అని వృద్ధ దంపతుల జవాబుతో మరీ నీరసపడింది మేరి.

మగత నిద్రతో వీరి సంభాషణ వింటూ రీటా జవాబిచ్చింది.

“అమ్మా, నన్ను మీరు ప్రేమతో పెంపకానికి తీసికొన్నప్పుడు మీకు వయస్సు నలభై సంవత్సరాలు. నాకన్నా పెద్దవారే. నేను పెంచలేనా” అంది.

కాస్త సుముఖంగా యిచ్చిన రీటా జవాబుతో మేరీ దేవుడు తన ప్రార్థన వింటున్నాడని ధైర్యపడింది. ఆలోచించడం ఆపలేదు. రీటా ఆలోచనలో పడింది. తన సంఘములో పేదవారెందరో ఉన్నారు.

విదేశీయులు కూడా ఉన్నారు. చైనా నుండే తేవాలా? అని తలస్తూ కలత నిదురలోకి జారింది.

వరుసగా మూడు కలలలో మొదటి రెండు కలలలో వ్యక్తులు స్పష్టంగా లేరు. మూడవ కల చాలా వివరంగా అర్ధవంతంగా ఉంది. కొందరు అపరిచిత వ్యక్తులు ఒక భవనము ఆవరణంలో నిలిచారు. వారిలో ఒక స్త్రీ రీటాను సమీపించింది. 10 నెలల పిల్లను ఎత్తుకొని ఉంది. రీటా చేతులు చాచి పసిపాపను అందుకోదలచింది. ఆ స్త్రీ పాపనందించడానికి నిరాకరిస్తుంది. ఎలాగో అయిష్టంగా పాపను మెల్లగా రీటా చేతుల కందించింది. ఆ పాప చైనా దేశస్తురాలే. అపరిమితానందంతో కేరింతలు కొడుతూ ఆ పాప ఎగిరి దూకి రీటా చేతుల్లో యిమిడి మెడపై చుట్టు చేతులు వేస్తున్న పాపను రీటా ముద్దాడింది. ఏదో తెలీని మమతాను రాగాలతో స్పందిస్తూ తల్లి ప్రేమ మేల్కొంది.

ఒక కమ్మని భావం చెలరేగింది. ఒక వేళ దేవుడే మేరీ అభ్యర్ధనను తను అంగీకరించేలా ప్రయత్నిస్తున్నారా? ప్రార్ధించ సాగింది. వెంటనే మెళకువ వచ్చింది.

“ప్రభూ, నీ చిత్తాన్ని నాకు స్పష్టంగా తెలియజేయండి. మా కోసం మౌనంగా ఏర్పాటు చేస్తావు. ఆశ్చర్య కారణాలైన అనురాగ బహుమతులు అందిస్తావు. కనీ, విని, ఎరుగని అద్భుతాలు మా కోసం చేస్తావు. చైనా పాప పెంపకం సమస్యను నీ ముందుచుతున్నాను. నీవే నా నిరీక్షణ. నీవిచ్చే నడిపింపుకోసం ఆశతో నీనామంలో కనిపెడుతున్నాను. ఆమెన్. మేరీ ప్రార్ధించిన తర్వాత తన భర్తతో కలల వివరాన్ని తెల్పింది. మెల్లగా గొణిగినట్లు భర్తను బ్రతిమిలాడుతూ” డేనీ, మేరీ కోరిక నెరవేర్చడం తప్పదనిపిస్తుంది. కలలో స్పష్టంగా దేవుడే ఆమె ప్రార్ధన ఆలకించి నాకు చూపించారు. నాకు ఏం చెయ్యాలో తోచడం లేదు. మేరీ చాల బెంగతో ఉంటుంది. ఏంచేద్దాం?” అంది. “రీటా, నేను కూడా అదే బాధలో ఉన్నాను. మేరీని సంతోషపెట్టడం మన కర్తవ్యం. అనాధకు ఆశ్రయమిస్తే దేవునికి ప్రీతిపాత్రులము కాగలము. ఆరోజు కుటుంబ ప్రార్ధన సమయంలో సామెతలలో పేదవారి పట్ల దేవుని వైఖరి గూర్చి మత్తయి 7:7 అడుగుడి మీకివ్వబడును వాక్యధ్యానం వారికి కనువిప్పు కల్గించింది.

దేవుడు తన గుప్పిలి విప్పి ప్రతిజీవి కోర్కె తీర్చునని ప్రార్ధించి, తమ అంగీకారం సూచించిన వెంటనే మేరీ, జేక్ ఒక్క సారిగా ప్రెయిజ్‌ద లార్డ్ అని అరిచారు. అందరూ స్తుతిగానాలు చేసారు. చైనాలో అనాధ శరణాలయం బృందాన్ని సంప్రతించి వారు ఆహ్వానించు గడువు కాలం పూర్తికాగానే కుటుంబ సమేతంగా చైనాకు తరలివెళ్ళారు.

చివరకు 2004 సంవత్సరం అక్టోబరు నెలలో ముద్దులొలికే పది నెలల పసిపాప ఎమ్మాను (Emma) పెంపకానికి అందుకున్నారు.

రీటా మూడవ కలలో చూచిన రీతిగా ఒక స్త్రీ అదే ఆకృతి వస్త్రధారణతో ఎదురయింది. అదే భవనపు ఆవరణం. అదే రీతిగా ఆ స్త్రీ మొదట పాపనందించడానికి నిరాకరించడం. ఆ తర్వాత రీటా పాపను అందుకోగానే ఉరకలు వేస్తూ ఆ పసిపాప రీటా కౌగిలిలో యిమిడి పోవడం, ఆ క్షణంలో భావాలన్నీ పునరావృతం కాగా రీటా కనులు మూసి దేవుని స్తుతించింది. వెంటనే మేరీ, జేక్, డేనీ, రీటాను సమీపించి పాపను అందుకొని తనివితీరా ముద్దుల వర్షం కురిపించారు. ప్రేమ తాకిడికి ఆ పసిపాప ఎమ్మా పరవశించింది. ఆ దివ్యాను భూతితో కుటుంబంతా నిస్సందేహంగా ఎమ్మా దేవుడందించిన బహుమతిగా స్వీకరించారు. హల్లెలూయా.





తన చదువుల కోసం ఇంటింటికి తిరిగి బఠానీలు అమ్మి స్కూలు ఫీజు కట్టేవాడు. మొత్తానికి స్కూలు ఖర్చులకు చాలినంత డబ్బు వచ్చింది కాని ఆకలవుతుంటే ఏమైనా కొనుక్కోటానికి మాత్రం కొంచెం చిల్లర మాత్రమే ఉన్నది.

ఆ తరువాత ఇంటిలో భోజనం పెట్టమని అడుగుదామని తలుపు తడితే ఓ అందమైన చిన్న అమ్మాయి తలుపుతీసింది. భోజనం అడుగుదామనుకున్నవాడల్లా ఓ గ్లాసు మంచి నీళ్లివ్వమని అడిగాడు. చూస్తే చాలా ఆకలితో ఉన్నట్టున్నాడనుకుని, ఆ అమ్మాయి లోపలికెళ్లి ఓ పెద్ద గ్లాసులో పాలు తెచ్చి యిచ్చింది. చాలా నెంపాదిగా ఆ పాలు తాగి ఆ పాల కోసం ఏమైనా డబ్బులివ్వాలా? అని అడిగాడు. “ఏమి ఇవ్వాల్సిన అవసరం లేదు. మా అమ్మ, దయతో చేసే పనులకు డబ్బు ముడిపెట్టకూడదు ” అని నేర్పింది.

థాంక్యూ సోమచ్!!, అని చెప్పి పాల్ విల్సన్ అక్కడ నుండి వెడుతూ ఉండగా శరీరంలో గొప్ప బలం రావటమే కాకుండా, ఎంతో బలహీనపడిన తన విశ్వాస జీవితం కూడా దేవుడు ఎలా మేలు చేస్తాడో అనుభవించాక ఆధ్యాత్మికంగా కూడా బలపడ్డాడు.

చాలా సంవత్సరాల తరువాత ఓ యువతి చాలా జబ్బుపడింది. ఆ గ్రామంలో సరైన వైద్యసదుపాయం లేనందున స్పెషలిస్టు డాక్టర్లకు చూపించటానికి పెద్ద పట్టణంలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. డా॥ పాల్ విల్సన్ గారికి ఆ కేసు అప్పచెప్పారు. ఆ అమ్మాయి వచ్చిన గ్రామం పేరు వినగానే ఆసక్తి ఎక్కువై ఆ అమ్మాయిని చూడటానికి వెళ్లాడు. డాక్టరు డ్రస్‌లో ఉన్న తను ఆమెను గుర్తుపట్టాడు. వెంటనే ఆపరేషన్

# ఒక్క గ్లాసు పాలు

బాల స్పందన

తగిన ఏర్పాట్లు చేశాడు, మంచి వైద్యసదుపాయాలు అందించి ఆమె ఎలాగయినా బ్రతకాలని ప్రయత్నాలు చేశాడు. చిట్టచివరికి ఎలాగయితేనేం తన ప్రయత్నాలను దేవుడు కరుణించాడు. ఆ అమ్మాయి బ్రతికింది. డా॥ పాల్ విల్సన్ హాస్పటల్ ఆఫీసుకు ఫోన్ చేసి, ఆ బిల్ పంపేముందు తనకు ఒకసారి పంపమని కోరాడు. ఆ బిల్లు వచ్చాక క్రింద ఏదో వ్రాసి ఆమె గదికి పంపాడు. పేదస్థితిలో ఉన్న తను, తనవారు బిల్లు ఎంతవస్తుందోనన్న కంగారులో ఉన్నారు. ఈ వైద్యానికయిన ఖర్చు, నా జీవితమంతా నేను పనిచేసి తీర్చాలి అనుకుంటూ బిల్లు రాగానే భయం, భయంగానే తెరచి చూచింది.

ఆ బిల్లు చివరలో ఉన్న ఒక్కలైను తన దృష్టిని ఆకర్షించింది. “ఒక్క పాల గ్లాసు కోసం ఈ బిల్లంతా చెల్లించబడింది” అని డా॥ పాల్ విల్సన్ గారి సంతకం ఉంది. కృతజ్ఞత నిండిన హృదయంతో కన్నీటితో ప్రభువును స్తుతించింది “ప్రభువా, మీకు వందనాలు. అనంతమైన మీ ప్రేమ మానవ హృదయాల్లోనూ, వారి చేతుల ద్వారాను ప్రవహిస్తోంది.”

పెద్దలు చెప్పేమాటొకటుంది. – నీళ్లమీద వేసే నీ రొట్టె తిరిగి వస్తుంది. ఈ రోజున నీవు చేసే మంచి పని రేపుటి రోజున నీకు గాని లేదా నీవు ప్రేమించే నీవారికి గాని, నీవు ఊహించని రీతిలో నీకు మేలు జరగటానికి కారణం కావచ్చు. ఒక వేళ ఈ జీవిత కాలమంతట్లో దాని ప్రతిఫలాన్ని నీవు చూడలేకపోయిన రానున్న శాశ్వత రాజ్యంలో తప్పక అనుభవిస్తాము.

***బాలలూ కథ మీకు నచ్చిందా! ఇతరుల అవసరతల్లో మనం సాయపడినపుడు దేవుడు మన అవసరతలు కూడా అద్భుతంగా తీరుస్తాడు. సరేనా?!!!***

F. BY CHRISTIANS HELPING...

1. Evangelism is sharing the gospel, by individual Christians

helping those who preach

2. As John praised his beloved Gaius for doing - 3 Jn 5-8

3. In this way they become "fellow workers for the truth"

[Perhaps we see why the gospel spread so far and fast in the first century. Not just preachers, but all Christians both collectively (churches) and individually were involved in evangelism, either sending, helping, or going themselves! Finally, allow me to suggest a few thoughts as to...]

## III. WHY EVANGELISM IS IMPORTANT

### A. WHEN EVANGELISM CEASES...

1. Christians wither, and are cut off for not bearing fruit - Jn 15:1-8

2. Churches are removed from their relationship with the Lord, and die - cf. Re 2:1-5; 3:1-2

### B. THUS EVANGELISM IS THE SPIRIT OF THE CHURCH...

1. Just as the body without the spirit is dead - cf. Ja 2:24

2. So Christians (and churches) without evangelism are dead!

CONCLUSION

1.Evangelism is therefore essential...

a. Not just for the saving of souls who need the gospel of Jesus Christ

b. But for the saving of souls who have the gospel of Jesus Christ!

2. What is your role in evangelism...?

a. To share the gospel of Jesus Christ!

b. Perhaps by going to other countries to tell others, or helping and sending those willing to go

Whether at home or abroad, let's make sure that both as individual Christians and as congregations that we never lose our heart for evangelism in all its forms...!

**స్పందన - సేవియర్స్ హార్ట్‌బీట్ సేవా పరిచర్యలలో అనేక విధాలుగా ప్రభువు సేవ జరుగుతున్నది. సువార్త అందని ప్రాంతాలలో సువార్త సభలు నిర్వహించి సువార్త ప్రకటించటమే కాకుండా, ఇంతవరకూ ప్రార్థనా మందిరాలు లేని గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలలో చిన్న చిన్న మందిరాలు నిర్మించటానికి ప్రభువు కృప చూపుతున్నారు. అనాథ, పేద పిల్లల మధ్యన సేవ కోసం ప్రార్థించండి. నమ్మకంగా, సమర్పించుకుని సేవలో సహకరించే వారు కావాలి. అలాగే పత్రికా పరిచర్య మొ॥ ఈ సేవా పనుల కోసం ప్రార్థించండి. ప్రభువు మిమ్ములను ప్రేరేపిస్తే మీ సేవా కానుకలు పంపి సేవలో సహకరించండి**



# అక్టోబరు గళ్ల నుడి కట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | ✠ | 2 | | ✠ | 3 | | 4 |
| | ✠ | ✠ | 5 | | ✠ | 6 | | ✠ | |
| ✠ | 7 | | | ✠ | 8 | | ✠ | 10 | ✠ |
| 11 | | ✠ | 12 | ✠ | | ✠ | 13 | | |
| ✠ | | ✠ | 14 | | ✠ | 15 | | | ✠ |
| 16 | ✠ | 17 | | ✠ | 18 | | | ✠ | 19 |
| | ✠ | 20 | ✠ | 21 | ✠ | | ✠ | 22 | |
| | ✠ | 23 | | | ✠ | ✠ | 24 | | |
| ✠ | 25 | | | | ✠ | 26 | ✠ | | |
| 27 | | ✠ | ✠ | ✠ | ✠ | 28 | | ✠ | ✠ |

**సూచనలు :**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.
2. పూర్తిచేసిన గ.ను.క ఈ నెల 20 లోపు మాకందేటట్లు పంపాలి. **ఇతర రాష్ట్రాలనుండి పంపేవారు స్పందన మీకు అందిన వెంటనే గనుక పూర్తిచేసి పంపండి. ఆ తరువాతి నెలలోనయినా అన్నీ కరెక్టు రాసినవారి పేర్లు ప్రకటిస్తాము.**

పూర్తి చేసి పంపిన వారి పేరు:......................................కోడ్ నెం:.........

**అడ్డం :**

1. ప్రకటన గ్రంథంలోని సప్తసంఘాలలో, ప్రథమ సంఘం – – –
2. "రక్షణ పొందుటకు దేవుడు – – నుండి మిమ్మును ఏర్పరచుకొనెను. (2 థెస్స పత్రిక)
3. మన మాసపత్రిక – – –
5. పెండ్లి కుమారుణ్ణి కలుసుకోటానికి – – మంది కన్యకలు బయలుదేరారు.
6. "ఆకాశమునుండి కలిగిన – – నమునకు అవిధేయుడను కాను" అన్నాడు భక్త పౌలు.
7. ఆదిమ సంఘంలో అపోస్తలులు "ప్రతి వానికి వాని వాని – – – కొలది పంచిపెట్టిరి.
8. "చిన్న మందా – – పడకుము."
11. "సముద్ర చేపలను ఆకాశ పక్షులను భూమిమీద – – ప్రతి జీవిని ఏలుడని దేవుడు ఆదాము హవ్వలతో అన్నాడు.
13. "పరలోక రాజ్యము మంచి – – – లను కొన వెదకుచున్న వర్తకుని పోలియున్నది."
14. "తన బట్ట నమ్మి – – కొనుక్కొనవలెను.

15. “ప్రియ విశ్వాసి! నీ విశ్వాస పరుగు పందెములో – – –”
17. ఈ రెండక్షరాల మధ్య “దొ” పెడితే ఓ దేశం పేరు వస్తుంది. ఆది కాండం 32 అధ్యాయంలో వుంది.
18. పేతురు, యోహానులు విద్యలేని – – – లని గ్రహించి ఆశ్చర్యపోయారు.
22. దీన్ని రుమాలున కట్టియుంచి, చెడ్డ దాసుడా! అనిపించుకొన్నాడు ఓ దాసుడు. – –
23. బిలామును డబ్బుకు గులామును చేశాడీ రాజు. – – –
24. యాయీరు కుమార్తెనుద్దేశించి యేసు ప్రభువన్నాడు. “– – – కుమీ” ఆ మాటకు చిన్న దానా, లెమ్మని అర్థం.
25. దావీదు ఆకాషు రాజువద్ద వెర్రివానివలె నటించి, బయలు దేరి ఈ గుహలో దాక్కున్నాడు. – – – –
27. యేసుకు బదులు ఈ బందిపోటు దొంగను కోరుకున్నారు. నాటి యూదులు. చివరి రెండక్షరాలు. – –
28. ప్రతిదినం దేవునికి – – చెల్లించాలి.

**నిలువు :**

1. పాత నిబంధనలో 15 గ్రంథం. – –
2. “– – నుండి నేనే కలుగబోవు వాటిని తెలియజేయుచున్నాను. (యెషయ 46 అధ్యా)
3. తాకుట లేదా టచ్ – –
4. – – లకు బొరియలును, ఆకాశపక్షులకు నివాసములు కలవుగాని.......
5. “ఆత్మ విషయమై దీనులైన వారు ధన్యులు! ఏ లోకము వారిది? – – – –
6. “ఒకని యెడల ఒకడు – – గలిగి కరుణా హృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుకొనుడి. (ఎఫెసీ పత్రిక)
7. ప్రిస్కిల్లా భర్త. పౌలు పత్రికలలో ఎక్కడున్నా భార్య భర్త లిరువురు కలిసివుంటారు.
8. కొర్నేలి – – పరుడు.
10. యేసు చెప్పాడు “నేనే మార్గము – – – జీవము.
12. – – – లో వున్నదంతా శరీరాశ, నేత్రాశ, జీవపు డంబము.
13. యిద్దరు – – – నా నామమున ఎక్కడ కూడి వుంటారో.....
15. “పురి విప్పిన నెమలికై పరవశించి నాట్యమాడి, కోకిలకై యేసుపాట కోరి కొసరి పాడెదను” పాటరాశారు. మన ఆరార్కేగారు. ఈ పల్లవిలో మొదటి పక్షి.
16. యిదే అనుకూల సమయం. నేడే – – – దినము.
17. దావీదుకు యుద్ధ సహాయంగా వచ్చారు కొందరు. 1దిన 12 అధ్యాయంలో జింకలంత పాద వేగముగల వారిలో తొమ్మిదవవాడు.
19. దావీదుకు మంచి స్నేహితుడు. బంధుత్వానికి బావమరిది.
21. “నీ యౌవనమును బట్టి నిన్నెవనిని తృణీకరింప ని – – –”. తిమోతికి భక్త పౌలు హితవు.
22. నీవు – – – బంగారుతో కరుణ పీఠము చేయవలెను. మోషేకు దైవాజ్ఞ (తల క్రిందులు)
25. ఆత్మను కలిగినవారమై మనము – – తండ్రి అని మొరపెట్టుచున్నాము.
26. ఇస్కరియోతు యూదాస్థానం కోసం యిద్దరిని నిలువబెట్టి చీట్లు వేశారు, శిష్యులు వారిరువురిలో మొదటి వ్యక్తి – – అను మారుపేరు గల బరబ్బా.



యెడతెగక ప్రార్థన చేయుడి. 1 థెస్స 5:17

# ప్రార్థన వేదిక

**1. కె. కిరణ్‌కుమార్– చీరాల మం॥**
తండ్రిగారి ఆరోగ్యం కోసం
**2. యన్. అన్నమ్మ– శ్రీకాళహస్తి**
కుమార్తె మారుమనస్సు కోసం
**3. యన్. భాస్కర్‌రావు– అచ్యుతపురం**
మా కుటుంబము కోసం
**4. కె. శారదగోవిందాచారి–కాజిపేట**
మా కుటుంబ ఆరోగ్యం కోసం
**5. బి. రాజారావు– మాచర్ల మం॥**
మా కుటుంబ శాంతి, సమాధానం కోసం
**6. రాజ్‌కిరణ్– భద్రాచలం**
కుటుంబసభ్యుల కోసం
**7. కె. పద్మజ– ఉయ్యూరు**
పాప ఆరోగ్యం, ఎదుగుదల కోసం
**8. యన్. మేర్సిబాయిమ్మ– భద్రాచలం**
నా ఆరోగ్యం, రిటైర్‌మెంట్ ఫండ్స్ కోసం
**9. ఎ. పుల్లయ్య– కడప**
నా కుమారుల మారుమనస్సు కోసం
**10. ఆర్. సరోజని– రాజోలు**
నా ఆరోగ్యం మరియు కుమారుని కోసం
**11. ప్రశాంతహాజిల్– చాగలమర్రి మం॥**
మా అక్క కుమార్తె ఆరోగ్యం కోసం
**12. పి. గౌరమ్మ– అనంతపురం జిల్లా**
ఇద్దరి కుమారుల ఉద్యోగాల కోసం
13. సిహెచ్.ఎ.ఇందిరరాణి– **గుంటూరుజిల్లా**
భర్త ఉద్యోగం, పిల్లల చదువుల కోసం
**14. జి. విజయకుమారి– యన్.జి. పాడు**
నా ఉద్యోగం, భర్త మారుమనస్సు కోసం
**15. వి. సునీత– విశాఖపట్నం**
పిల్లల చదువుల కోసం
**16. ఎ. చిన్నయ్య– బండిఆత్మకూరు**
నా ఉద్యోగం కోసం
**17. యన్. సత్యనారయణ– విశాఖపట్నం**
సతీష్ ఉద్యోగం కోసం
**18. టి. మోహన్‌రావు– మెదక్ జిల్లా**
**తమ్ముని వివాహం కోసం**
**19. వి. సూర్యకాంతమ్మ–జనాపాడు**
ప్రకాష్ సమస్యల కోసం
**20. జి. వెంకటమ్మ– నంధ్యాల**
నా ఆరోగ్యం కొరకు, కిషోర్ కోసం
**21. డి. సామ్యుల్– తిరువళ్లూరు**
కుమారుని ఉద్యోగం, వివాహం కోసం
**22. ఎ. ఆశీర్వాదమ్మ– కర్నూలు**
మేరి, థామస్‌ల మారుమనస్సు కొరకు
**23. పి. మేరి– ఆథోని**
కుమార్తె సొంత ఇంటి నిర్మాణం కోసం
**24. శ్రీమతి మేరెమ్మదేవసహాయం– విశాఖ**
మా కుటుంబము కోసం
**25. సి. సౌజన్య– అనంపురం**
నా చదువు కోసం, నా కుటుంబము కోసం
**26. జి.ఐ. తారాదేవి– విశాఖపట్నం**
కుటుంబ సమస్యల కోసం
**27. టి. జ్ఞానమ్మ– సంగారెడ్డి**
**రాణి ఆరోగ్యం, ఉద్యోగం కోసం**
**28. పి. జెమ్స్– నంధ్యాల**
**కుమారుని ఆరోగ్యం, వివాహం కోసం**
**29. కె. సుందర్– రాయచూర్**
వర్క్‌షాప్ కోసం
**30. బి. బెన్నయ్య– యర్రగుంట్ల మం॥**
మేనల్లుడు తిరిగి వచ్చుట కోసం

**ప్రార్థనలు ఆలకించే దేవుడు** – ప్రియదైవజనులు దేవసహాయం గారికి ప్రార్థన వేదిక ద్వారా మీరు ప్రచురిస్తోన్న ప్రార్థనా మనవులన్నిటిని బట్టి దేవునికి వందనాలు. మా బావమరిది ఇంటర్వ్యూ విషయమై ప్రార్థించమని మీకు రాశాను, ప్రార్థిస్తున్నామని తెలియజేస్తూ ఎంతో ఆప్యాయంగా దేవుని వాక్యాలతో మీరు రాసిన ఉత్తరం ఎంతో ధైర్యాన్నిచ్చింది. బాంబే నుండి మా బావమరిది శేఖర్ ఫోన్ చేసి ఉద్యోగం తనకు వచ్చిందని చెప్పాడు. అన్ని రోజులు మీ ఉత్తరమే నా మదిలో మెదిలింది. ప్రార్థించినందుకు మీకు వందనాలు. మొదటి జీతంలోని కానుక రు. 2000 మీ సేవకు పంపిస్తున్నాను. **– యస్ ప్రకాశ్, కొత్తగూడెం**